సంపుటి : 18
సంచిక : 221
Vol : 18
Issue : 221

RNI NO: TEL/TEL/2009/28544

తెలంగాణ & ఆంధ్రప్రదేశ్

పీపుల్స్‌డైరీ

సమగ్ర వార్తా దినపత్రిక

విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం

Editor : KONDAPARTHI KIRAN
CELL : 9493019044

వరంగల్, ఆదివారం 1 నవంబర్ 2026
Warangal, Sunday 1 November 2026

పేజీలు : 08
వెల రూ : 4-00

Pages : 08
Price : 4-00



www.epaper.peoplesdairynews.com
www.peoplesdairynews.com


Published From Warangal : Circulated in Hyderabad, Rangareddy, Warangal, Khammam, Nalgonda, Medak, Karimnagar, Nizamabad & TG All Districts

అమిత్ షై

హైదరాబాద్ వేదికగా బీజేపీ వ్యూహం!

- షా నేతృత్వంలో మహా పాదయాత్ర
- కాంగ్రెస్ నిరసనలకు కౌంటర్ కార్యాచరణ..
- గ్రేటర్, ఎమ్మెల్సీ ఎన్నికలే లక్ష్యంగా కేడర్‌లో జోష్ నింపే ప్రయత్నం

2వ పేజీలో..



భారత వైమానిక దళానికి కొత్త బాస్!

కీలక ఆపరేషన్లలో భాగస్వామ్యం



పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ :భారత వైమానిక దళం నూతన అధిపతిగా(ఐఏఎఫ్ చీఫ్) ఎయిర్ చీఫ్ మార్షల్ అశుతోష్ దీక్షిత్ శనివారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. దాదాపు 43 ఏళ్ల సుదీర్ఘ సేవ అనంతరం పదవీ విరమణ పొందిన ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ నుంచి ఆయన ఈ బాధ్యతలను స్వీకరించారు. సాధారణంగా విమానం నడిపే అనుభవంతో పాటు 20కి పైగా విభిన్న రకాల విమానాల్లో 3,500 గంటలకు పైగా విమానాలు నడిపిన అత్యంత అనుభవం కలిగిన ఫైటర్ పైలట్‌గా అశుతోష్ దీక్షిత్‌కు ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. నాలుగు దశాబ్దాల పాటు సాగిన తన సుదీర్ఘ సైనిక ప్రయాణంలో ఎయిర్ చీఫ్ మార్షల్ అశుతోష్ (మిగతా 2లో)

తెలంగాణకు మళ్లీ వర్షసూచన

- పలు జిల్లాల్లో 4 రోజుల పాటు కురిసే చాన్స్
- వాతావరణశాఖ హెచ్చరికలు జారీ

పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : తెలంగాణకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం రెయిన్ అలర్ట్ జారీ చేసింది. రాష్ట్రంలో మరోసారి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ వెల్లడించింది. అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో నవంబర్ 1 నుంచి నవంబర్ 4వ తేదీ వరకు వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ముఖ్యంగా రైతులు, వ్యవసాయ పనులకు వెళ్లేవారు వాతావరణ పరిస్థితులను గమనిస్తూ జాగ్రత్తలు తీసుకోవా లని వాతావరణ పరిస్థితులు (మిగతా 2లో...)




అక్రమార్కుడి గుప్పిట కలెక్టరేట్

పవర్‌తో ఫైల్స్‌కు బ్రేక్..

- మానుకోట కలెక్టరేట్‌కు పట్టుకున్న శని వీడేదెన్నడు..?
- డీఎంఎఫ్ నిధుల ఖర్చుపై లెక్కలు తేలాలి...
- మండల అధికారుల బిల్లులు, భూదాన భూముల వసూళ్లపై విచారణకు డిమాండ్..
- మంత్రి పేరుతో బెదిరింపులు...?
- సమగ్ర విచారణ జరపాలి..

మహబూబాబాద్, పీపుల్స్ డైరీ : మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో పరిపాలన వ్యవహారాలపై తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. కలెక్టరేట్‌లో కీలకంగా వ్యవహరిస్తున్న 'పవర్ సింగ్'గా ఉద్యోగ వర్గాల్లో చెప్పుకుంటున్న వ్యక్తి పవర్‌తోనే అనేక ఫైళ్లు, బిల్లులు, చెక్కులు ఆగిపోతున్నాయనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఇవి ఆరోపణలు మాత్రమే అయినప్పటికీ.. వీటిపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలు వెల్లడించాలని ఉద్యోగ (మిగతా 2లో...)



పట్టామాటున ప్రభుత్వ భూమి హాంఫట్..!

- వెల్తుర్లపల్లి, నారాయణగిరి పల్లి భూ వివాదంలో కీలక మలుపు...
- 875 ప్రైవేట్ భూమి చాటున 874 ప్రభుత్వ భూమి కబ్జా..?
- పట్టాకు మించిన భూమి ఎక్కడి నుండి వచ్చింది..?
- నాయకుల చేతులు తడిపినట్టు ఆరోపణలు..

2వ పేజీలో..



పోలీసులను చూసి పరుగులు...

- తీగల రూపంలో ఎదురొచ్చిన మృత్యువు
- అనుకోని విపత్తులో ఇద్దరు యువకులు మృతి
- అడవి పందుల కోసం విద్యుత్ ఫెన్సింగ్..
- పరుగెత్తి వైర్లకు తాకడంతో విషాదం...

పీపుల్స్‌డైరీ- హైదరాబాద్ : ఇంజినీరింగ్ విద్యార్థులు పొలాల్లో రాత్రి పూట మందు పార్టీ చేసుకుంటుండగా.. పోలీసుల పెట్రోలింగ్ వాహనం అటుగా వస్తోంది. దీంతో భయపడిపోయిన వారు.. పోలీసులకు దొరక్కూడదనే పరుగులు తీశారు. కానీ, ఇదే ఓ ఇద్దరి ప్రాణాలను బలితీసుకుంది. అడవి పందుల నుంచి పంటను కాపాడుకోడానికి ఓ రైతు తన పొలానికి పెట్టిన ఎలక్ట్రిక్ ఫెన్సింగ్ వారికి తగిలింది. దీంతో విద్యుదాఘాతానికి గురైన ఇద్దరు చనిపోయారు. ఈ ఘటన హైదరాబాద్ శివారులో శనివారం తెల్లవారుజామున జరిగినట్టు పోలీసులు తెలిపారు.

చిలుకూరు కేజీ రెడ్డి ఇంజినీరింగ్ కాలేజీ చదువుతోన్న ఇద్దరు విద్యార్థులు విద్యాఘాతంతో ప్రాణాలు కోల్పోయిన విషాదకర ఘటన రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలంలో శనివారం తెల్లవారుజామున (మిగతా 2లో...)

కొండచిలువకు కోళ్ల విందు...

- బొజ్జ నిండా తిని బజ్జుంది...
- అర్ధరాత్రి కోళ్లఫాంలోకి చొరబడ్డ పైథాన్..
- ఉపాధి కోసం పెంచుకున్న కోళ్లు మాయం..

పీపుల్స్‌డైరీ-ఆసిఫాబాద్ : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం గోలేటి గ్రామంలో భారీ కొండచిలువ కలకలం సృష్టించింది. రాత్రికి రాత్రే ఓ కోళ్ల ఫామ్‌లోకి చొరబడిన కొండచిలువ.. ఏకంగా పది కోళ్లను మింగేసింది. కడుపు నిండా కోళ్లను ఆరగించిన ఆ కొండచిలువ.. కదల్లేని స్థితిలో అదే ఫామ్‌లో (మిగతా 2లో...)



పీపుల్స్‌డైరీ
వరంగల్
ఆదివారం, 1 నవంబర్ 2026
సంపుటి : 18, సంచిక : 221

పట్టా మాటున ప్రభుత్వ భూమి హాంఫట్....

- వెల్తుర్లపల్లి, నారాయణగిరి పల్లి భూ వివాదంలో కీలక మలుపు...
- 875 ప్రైవేట్ భూమి చాటున 874 ప్రభుత్వ భూమి కబ్జా..?
- పట్టాకు మించిన భూమి ఎక్కడి నుండి వచ్చింది..?
- నాయకుల చేతులు తడిపినట్టు ఆరోపణలు..

వెంకటాపూర్, పీపుల్స్ డైలీ: వెంకటాపూర్ మండలం వెల్తుర్లపల్లి, నారాయణగిరి పల్లి గ్రామాల పరిధిలోని భూ వివాదం ఇప్పుడు కొత్త మలుపు తిరిగింది. ఈ వివాదంలో సర్వే నంబర్ 875 ప్రైవేట్ పట్టా భూమి పేరుతో 874 సర్వే నెంబర్ లోని ప్రభుత్వ భూమిని కబ్జా చేసారని తేలింది.

అసలు వివాదం ఏంటి..?

సర్వే నంబర్ 875 ప్రైవేట్ పట్టా భూమి అయితే, దానికి ఆనుకుని ఉన్న సర్వే నంబర్ 874 ప్రభుత్వ భూమి ఉంది. ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులు 875 లో తమకు ఉన్న పట్టా భూమికి మించి, అదనంగా 874 ప్రభుత్వ భూమిని కూడా కలిపేసుకుని అనుభవిస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. పట్టా ఎన్ని ఎకరాలు ఉంటే, క్షేత్రంలో ఎంత ఎకరాలు అనుభవించడం, మిగిలిన అదనపు భూమిని 874 ప్రభుత్వ భూమిలోకి లెక్క చూపకుండా అనుభవించడం జరుగుతోందని గ్రామస్తులు చెబుతున్నారు. 875 ప్రైవేట్ భూమి పేరు చెప్పుకుని, 874 ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే ఎవరికీ అనుమానం రాదు అనే ఆలోచనతో ఈ మతలబు చేస్తున్నారా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కొంతమంది రైస్ మిల్ యజమానులు కూడా ఈ భూములను కొనుగోలు చేసినట్టు చూపిస్తూ, పత్రాలు సృష్టించారా? అనే కోణంలో కూడా విచారణ జరగాలని కోరుతున్నారు.

నాయకుల చేతులు తడిపారా...

ఈ మతలబు బయటకు రాకుండా ఉండేందుకు ఊరిలో కొద్దో గొప్పో పలుకుబడి ఉన్న నాయకుల చేతులు తడిపినట్టు విశ్వసనీయ సమాచారం అందుతోంది. మాకు వ్యతిరేకంగా అధికారులకు గానీ, పత్రికలకు గానీ ఎలాంటి సమాచారం ఇవ్వద్దు, మాకు సహకరించండి, మా వెంట నిలబడండి అంటూ బేరసారాలు జరుపుతున్నట్టు గ్రామంలో చర్చ జరుగుతోంది.

డిజిటల్ సర్వేతోనే వాస్తవం....

875 ప్రైవేట్ భూమికి సంబంధించి అసలు పట్టా ఎంత? గత పదేళ్ల పహాణీల్లో ఎంత నమోదైంది? ప్రస్తుతం క్షేత్రంలో ఎంత అనుభవిస్తున్నారు? అనే వివరాలను బయటకు తీయాలి. అలాగే 874 ప్రభుత్వ భూమి ఎంత మేర ఆక్రమణకు గురైంది? అనేది డిజిటల్ సర్వేతోనే తేలుతుంది. పాత పహాణీలు తవ్వి తీసి, సరిహద్దులు నిర్ణయించి, పట్టాకు మించిన భూమిని గుర్తించి, ప్రభుత్వ భూమిని కాపాడాలని, అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

పవర్‌తో ఫైల్స్‌కు బ్రేక్?

(మొదటి పేజీ తరువాయి)

సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

డీఎంఎఫ్ నిధులపై అనుమానాలు...

డీఎంఎఫ్ అంటే జిల్లా ఖనిజ నిధి. గనుల తవ్వకాల వల్ల నష్టపోయిన ప్రాంతాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం గనుల యజమానుల నుండి వసూలు చేసిన డబ్బుతో ఏర్పాటు చేసిన నిధి ఇది. పేదల అభివృద్ధికి, తాగునీరు, విద్య, వైద్యం లాంటి మౌలిక సదుపాయాలకు వాడాల్సిన నిధులు ఇవి. మరి ఈ నిధుల నుండి ఇప్పటివరకు ఎంత మేర ఖర్చు అయ్యింది? ఆ ఖర్చు దేని దేనికి చేశారు? ఫర్నిచర్, ఇతర సౌకర్యాలకు ఎంత ఖర్చు పెట్టారు? అనే వివరాలను బహిర్గతం చేయాలని డిమాండ్ వినిపిస్తోంది. టెండర్ ప్రక్రియ పాటించారా? బిల్లుల వివరాలు ఏంటి? నిబంధనల ప్రకారం ఖర్చు చేశారా? లేదా? అనేది తేల్చాలని కోరుతున్నారు. ఒకవేళ నిబంధనల ప్రకారమే ఖర్చు చేసి ఉంటే.. ఆ వివరాలు బయటపెడితే అపోహలు తొలగిపోతాయి కదా?

మండల అధికారుల బిల్లులు, భూదాన భూములపై ఆరోపణలు...

మండల స్థాయి అధికారులు విధుల్లో భాగంగా ప్రభుత్వ కార్యక్రమాల కోసం ముందుగా సొంతంగా ఖర్చు పెట్టి బిల్లులు పెడితే.. వాటికి తిరిగి చెల్లింపులు జరిగాయా? లేదా? జరగకపోతే కారణాలేంటి? నిధులు లేకనా? లేక ఫైళ్లు కదలకనా? ఫైళ్లు ఎక్కడ ఆగాయో ఫైల్ మూమెంట్ రిజిస్టర్ తనిఖీ చేస్తే తెలుస్తుంది కదా? అని ప్రశ్నిస్తున్నారు.

అంతేకాకుండా.. భూదాన భూముల వ్యవహారంలో ఒక మండలంలో లక్షల్లో వసూళ్లు జరిగాయనే ఆరోపణలు ఉన్నాయని.. ఆ మండలానికి చెందిన అధికారిని ఈ పవర్ సింగే కాపాడుతున్నారని.. వారి బంధానికి విలువనిస్తూ వెనుక ఉండి నడిపిస్తున్నారనే ప్రచారం కూడా ఉంది. దీనిపై కూడా విచారణ జరపాలని కోరుతున్నారు. అసలు భూదాన భూముల్లో వసూళ్లు జరిగాయా? జరిగితే ఎంత? ఎవరి ప్రమేయం ఉంది? అనేది తేల్చాలని అంటున్నారు.

మంత్రి పేరుతో బెదిరింపులా..?

ఈ వ్యవహారాల్లో అత్యంత తీవ్రమైన ఆరోపణ ఏంటంటే.. ఎవరైనా గట్టిగా ప్రశ్నిస్తే.. 'నేను మంత్రి తాలూకా మనిషిని.. మంత్రి ద్వారా చెప్పిస్తా' అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నట్లు సమాచారం వినిపిస్తోంది. ఒక ప్రభుత్వ ఉద్యోగి ఇలా మంత్రి పేరు వాడుకోవడం సరైనదా? ఇది ప్రభుత్వ ప్రతిష్టకు, మంత్రి ప్రతిష్టకు భంగం కలిగించడం కాదా? అని ఉద్యోగులు ప్రశ్నిస్తున్నారు. దీనిపై మంత్రి కార్యాలయం కూడా ఆరా తీయాలని కోరుతున్నారు.

సమగ్ర విచారణ జరపాలి...

ఈ నేపథ్యంలో ఉన్నతాధికారులు స్పందించి.. డీఎంఎఫ్ నిధుల వినియోగం, పెండింగ్ ఫైళ్లు, మండల అధికారుల బిల్లులు, భూదాన భూముల వసూళ్ల ఆరోపణలు.. అన్నింటిపై సమగ్ర విచారణ జరిపి.. ఫైల్ మూమెంట్ రిజిస్టర్, ఆడిట్ రిపోర్ట్ లను పరిశీలించి.. ఆరోపణలు ఎదుర్కొంటున్న పవర్ సింగ్ ను ప్రస్తుతం కొనసాగుతున్న కీలక స్థానం నుండి తప్పించి.. న్యాయం చేయాలని ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. దీనిపై జిల్లా కలెక్టర్, రాష్ట్ర ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కొండచిలువకు కోళ్ల విందు...

(మొదటి పేజీ తరువాయి)

ఉండిపోవడంతో తెల్లవారుజామున ఈ దృశ్యాన్ని చూసిన మహిళ ఒక్కసారిగా హడలిపోయింది. గ్రామానికి చెందిన ఓ మహిళకు డ్వాక్రా సంఘం ద్వారా ఇందిరా మహిళా శక్తి పథకం కింద 25 కోడి పిల్లలు అందినట్టు తెలుస్తోంది. వాటిని పెంచుకుంటూ జీవనోపాధి పొందాలనే ఉద్దేశంతో ఇంటి వద్దే కోళ్ల ఫామ్ ఏర్పాటు చేసుకున్నారు. అయితే రాత్రి సమయంలో ఆహారం కోసం వచ్చిన భారీ కొండచిలువ.. కోళ్ల ఫామ్‌లోకి చొరబడి కోళ్లపై దాడి చేసింది. అక్కడ ఉన్న కోళ్లలో దాదాపు పది కోళ్లను మింగేసింది.

అనంతరం భారీ శరీరంతో కదలలేని స్థితిలో ఫామ్‌లోనే ఉండిపోయింది. ఉదయం కోళ్ల ఫామ్‌ను పరిశీలించేందుకు వెళ్లిన మహిళకు కొండచిలువ కనిపించడంతో భయంతో వణికిపోయారు. వెంటనే గ్రామస్తులకు సమాచారం అందించడంతో పెద్ద సంఖ్యలో స్థానికులు అక్కడికి చేరుకుని కొండచిలువను చూసేందుకు ఎగబడ్డారు. ఈ ఘటనపై బాధితురాలు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించినట్లు స్థానికులు తెలిపారు. జీవనోపాధి కోసం పెంచుకుంటున్న కోళ్లను కొండచిలువ మింగేయడంతో బాధితురాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పథకం ద్వారా వచ్చిన కోళ్లతో ఉపాధి పొందాలనుకున్న మహిళకు.. కొండచిలువ రూపంలో అనుకోని నష్టం ఎదురైంది. ఈ ఘటనతో గోలేటి గ్రామంలో కొండచిలువ సంచారం స్థానికుల్లో ఆందోళన కలిగిస్తోంది.

భారత వైమానిక దళానికి కొత్త బాస్!

(మొదటి పేజీ తరువాయి)

టీక్షిత్ కమాండ్, స్టాఫ్, ఇన్‌స్ట్రక్షనల్ విభాగాల్లో అనేక కీలక బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. డిసెంబర్ 6, 1986న భారత వైమానిక దళానికి చెందిన ఫైటర్ స్ట్రీమ్‌లో ఆయన నిమామకం పొందారు. ఆయన నేషనల్ డిఫెన్స్ అకాడమీ, డిఫెన్స్ సర్వీసెస్ స్టాఫ్ కాలేజ్, నేషనల్ డిఫెన్స్ కాలేజ్‌ల పూర్వ విద్యార్థి కావడం గమనార్హం. మిరాజ్-2000, మిగ్ వేరియంట్లు, కిరణ్, జాగ్వార్, ఐఎల్-78, హాక్, తేజస్ వంటి అధునాతన విమానాల్లో 3,500 గంటలకు పైగా విస్తృతమైన ఫ్లయింగ్ అనుభవం ఆయనకు ఉంది. ఆయన ఓ ఎక్స్‌పెరిమెంటల్ టెస్ట్ పైలట్, క్వాలిఫైడ్ ఫ్లయింగ్ ఇన్‌స్ట్రక్టర్ కూడా.

తన సేవ కాలంలో ఎయిర్ చీఫ్ మార్షల్ అశుతోష్ దీక్షిత్ అనేక చారిత్రాత్మక సైనిక చర్యల్లో చురుగ్గా పాల్గొన్నారు. ఆపరేషన్ సఫేద్ సాగర్, ఆపరేషన్ రక్షక్, ఆపరేషన్ సింధూర్ వంటి ముఖ్యమైన మిషన్లలో ఆయన సేవలందించారు. పశ్చిమ రంగంలో ఉన్న కీలకమైన ఫ్రంట్-లైన్ ఫైటర్ ఎయిర్ బేస్‌తో పాటు దక్షిణ రంగంలోనే ప్రముఖ ఫైటర్ శిక్షణ కేంద్రానికి కూడా ఆయన నేతృత్వం వహించారు. వైమానిక దళ నూతన అధిపతిగా ఆయన నియామకంపై పలువురు ఆర్మీ, డిఫెన్స్ అధికారులు హర్షం వ్యక్తం చేశారు.

తెలంగాణకు మళ్లీ వర్షసూచన

(మొదటి పేజీ తరువాయి)

సూచిస్తున్నా యి. నేడు సాయంత్రం ఉమ్మడి వరంగల్, ఖమ్మం, రంగారెడ్డి జిల్లాలతో పాటు హైదరాబాద్, యాదాద్రి భువనగిరి, సిద్దిపేట జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. ఈ ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో పాటు ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. మరోవైపు.. రాష్ట్రంలోని తూర్పు తెలంగాణ జిల్లాల్లో ఇప్పటికే పలు ప్రాంతాల్లో వర్షాలు కురిశాయి. శుక్రవారం సాయంత్రం ఉత్తర తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షపాతం నమోదైంది. మిగిలిన ప్రాంతాల్లో ఆకాశం మేఘావృతమై ఉండటంతో పాటు అక్కడక్కడా చిరుజల్లులు పడ్డాయి.

గత 24 గంటల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వారావుపేటలో అత్యధికంగా 66.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. తూర్పు తెలంగాణలోని పలు ప్రాంతాల్లో మంచి వర్షాలు కురవగా, ఉత్తర తెలంగాణలో తేలికపాటి వర్షాలు నమోదయ్యాయి. మిగిలిన జిల్లాల్లో మేఘావృత వాతావరణం కొనసాగింది. నవంబర్ 2, 3 తేదీల్లో ఉమ్మడి ఆదిలాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ సూచించింది. అల్పపీడనం ప్రభావంతో రానున్న రోజుల్లో వర్షాల తీవ్రత ప్రాంతాలవారీగా మారే అవకాశం ఉందన్నారు. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాల సమయంలో చెట్ల కింద, విద్యుత్ స్తంభాల సమీపంలో నిలబడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ పనులు చేసేవారు మెరుపులు సంభవించే సమయంలో బహిరంగ ప్రదేశాల్లో ఉండకుండా సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలన్నారు. వర్షాలపై వాతావరణశాఖ జారీ చేసే తాజా సూచనలను ఎప్పటికప్పుడు గమనించాలని అధికారులు సూచిస్తున్నారు.

పోలీసులను చూసి పరుగులు...

(మొదటి పేజీ తరువాయి)

చోటుచేసుకుంది. రాజేంద్రనగర్ సర్కిల్ ఉప్పర్‌పల్లికి చెందిన మోక్షచరణ్ (20), బల్కంపేటకు చెందిన యశ్వంత్ (20) కేజీరెడ్డి కాలేజీలో బీటెక్ థర్డ్ ఇయర్ చదువుతున్నారు. వీరు ఇద్దరూ కొంతమందితో కలిసి పెద్దమంగళారం సమీపంలోని వ్యవసాయ పొలాల్లో మద్యం సేవించడానికి శుక్రవారం రాత్రి వెళ్లారు.

తెల్లవారుజామున 2 గంటల సమయంలో మద్యం సేవిస్తుండగా.. పోలీసు పెట్రోలింగ్ వాహనం అటువైపు వచ్చింది. దీంతో పోలీసులకు దొరక్కుండా తప్పించుకోడానికి మోక్ష చరణ్, యశ్వంత్ పరుగులు తీశారు. పొలాల మధ్య నుంచి వెళ్తుండగా అక్కడ పంట రక్షణ కోసం ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలు వారికి తగిలి మృతి చెందారు. ఘటన గురించి తోటి విద్యార్థులు.. కాలేజీ యాజమాన్యానికి సమాచారం ఇవ్వడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఘటన స్థలానికి పోలీసులు చేరుకోగా.. అప్పటికే విద్యార్థులు మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని.. పోస్ట్‌మార్టం కోసం ఉస్మానియా ఆసుపత్రికి పోలీసులు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు మెయినాబాద్ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలను కొనసాగిద్దాం

ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్

నడికుడ, అక్టోబర్ 31 (పీపుల్స్‌డైరీ) : భారత లోహపు మనిషి, దేశ ప్రథమ ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని నడికుడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం "జాతీయ ఐక్యత దినోత్సవం" ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ముందుగా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశాన్ని ఏకం చేయడంలో పటేల్ చేసిన సేవలు చిరస్మరణీయమని, విద్యార్థులు ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. దేశ ఐక్యత, సమగ్రతలను కాపాడటంలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకమని పేర్కొన్నారు. అనంతరం గ్రామస్తులలో ఐక్యత భావాన్ని పెంపొందించేలా విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి గ్రామంలో ఉత్సాహంగా ఐక్యత దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. దేశభక్తి నినాదాలతో గ్రామం మార్మోగింది. ర్యాలీ అనంతరం పాఠశాల ప్రాంగణంలో దేశ ఐక్యతను కాపాడుతామని అందరిచేతా జాతీయ ఐక్యత దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లకావత్ దేవా కంచ రాజ్ కుమార్ వుల్లూరి రామకృష్ణ ప్రీ ప్రైమరీ టీచర్ బండి శ్వేత విద్యార్థులు సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



అమిత్‌సై

పీపుల్స్‌డైరీ-పొలిటికల్ బ్యూరో : దేశ రాజకీయాల్లో మారుతున్న సమీకరణాల నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) దక్షిణాది రాష్ట్రాలపై ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ముఖ్యంగా తెలంగాణను రాజకీయంగా కీలక వేదికగా భావిస్తున్న పార్టీ అధిష్ఠానం.. హైదరాబాద్ కేంద్రంగా సరికొత్త కార్యాచరణకు శ్రీకారం చుడుతోంది. జాతీయ స్థాయిలో ప్రతిపక్షాల నుంచి ఎదురవుతున్న విమర్శలు, నిరసనలకు రాజకీయంగా సమాధానం ఇచ్చే దిశగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్వయంగా హైదరాబాద్‌లో నిర్వహించనున్న మహా పాదయాత్ర ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.


ఎన్నికల సంఘం, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ అంశాలపై ఇండియా కూటమి ఆందోళనలకు సిద్ధమైంది. ఇందులో భాగంగా నవంబర్ 1న దేశ రాజధాని ఢిల్లీలో భారీ మార్చ్ నిర్వహించాలని నిర్ణయించింది. ఈ నిరసనలో పాల్గొనేందుకు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఢిల్లీకి చేరుకుంటున్నారు. ఈ పరిణామాలకు రాజకీయంగా దీటైన సమాధానం ఇచ్చేందుకు బీజేపీ తన వ్యూహానికి పదును పెడుతోంది. కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్షాల ప్రచారాన్ని తిప్పికొట్టే లక్ష్యంతో నవంబర్ 2న హైదరాబాద్‌లో భారీ పాదయాత్ర నిర్వహించేందుకు కార్యాచరణ సిద్ధం చేసింది. ఈ కార్యక్రమానికి అమిత్ షా స్వయంగా హాజరుకానుండటం ప్రాధాన్యత సంతరించుకుంది.

గ్రేటర్, ఎమ్మెల్సీ ఎన్నికలపై గురి..

రాబోయే గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలతో పాటు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను కూడా బీజేపీ దృష్టిలో పెట్టుకున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో పార్టీని మరింత బలోపేతం చేయడం, నాయకులు, కార్యకర్తల్లో ఉత్సాహం నింపడం, వివిధ సామాజిక వర్గాలకు చేరువ కావడం వంటి లక్ష్యాలతో హైదరాబాద్‌ను కేంద్రంగా ఎంచుకున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ చేపడుతున్న నిరసనలకు తెలంగాణ గడ్డ నుంచే రాజకీయ సమాధానం ఇచ్చేలా బీజేపీ ఈ కార్యక్రమాన్ని రూపొందించింది. అమిత్ షా ప్రత్యక్షంగా పాల్గొననున్న ఈ మహా పాదయాత్ర ద్వారా పార్టీ తన రాజకీయ కార్యాచరణను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సిద్ధమవుతోంది. దీంతో నవంబర్ 2న హైదరాబాద్‌లో జరగనున్న ఈ కార్యక్రమం రాష్ట్ర రాజకీయాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది.

ఖరారైన అమిత్ షా పర్యటన షెడ్యూల్..

నవంబర్ 2న అమిత్ షా ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకోనున్నారు. మధ్యాహ్న భోజన విరామంతో పాటు పార్టీ ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించనున్నారు. అనంతరం మధ్యాహ్నం 3.50 గంటలకు నిజాం కాలేజీ వద్దకు చేరుకుంటారు. సాయంత్రం 4 గంటలకు అక్కడ ఉన్న బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహం నుంచి మహా పాదయాత్ర ప్రారంభం కానుంది. నగరంలోని ప్రధాన మార్గాల మీదుగా సాగనున్న ఈ యాత్ర మొజంజాహీ మార్కెట్ చౌరస్తా వద్ద ముగియనుంది. అక్కడ నిర్వహించే ముగింపు సభలో అమిత్ షా పార్టీ శ్రేణులతో పాటు ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు.



ఈ పాదయాత్రను కేవలం పార్టీ కార్యక్రమానికే పరిమితం చేయకుండా విస్తృత ప్రజా భాగస్వామ్యంతో నిర్వహించాలని బీజేపీ భావిస్తోంది. పార్టీ కార్యకర్తలు, నాయకులతో పాటు తటస్థులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, వైద్యులు, న్యాయవాదులు, మేధావులను పెద్ద సంఖ్యలో భాగస్వాములను చేసేందుకు ప్రణాళిక రూపొందించింది. ముఖ్యంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై కాంగ్రెస్ చేస్తున్న విమర్శలు, ప్రచారానికి సమాధానం చెప్పడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పార్టీ నేతలు చెబుతున్నారు. ప్రతిపక్షాలు ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తూ ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నాయని బీజేపీ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలో వాస్తవాలను ప్రజలకు వివరించడంతో పాటు ప్రతిపక్షాల ఆరోపణలను రాజకీయంగా ఎదుర్కోవాలని భావిస్తోంది.

4వ బెటాలియన్‌లో ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవం

సర్దార్ పటేల్‌కు ఘన నివాళులు

పీపుల్స్‌డైరీ-వరంగల్ : భారత ఉక్కు మనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని, 4వ బెటాలియన్ వేదికగా రాష్ట్రీయ ఏక్తా దివాస్ (జాతీయ ఐక్యతా దినోత్సవం)ను శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంకు బెటాలియన్ కమాండెంట్ ఎన్.వి.ఎస్. శ్రీనివాస రావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. కార్యక్రమంలో భాగంగా కమాండెంట్ శ్రీనివాసరావు సర్దార్ వల్లభభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. అనంతరం బెటాలియన్ సిబ్బంది, అధికారులతో కలిసి ఆయన జాతీయ ఐక్యతా ప్రమాణం చేయించారు. దేశ సమగ్రతను, భద్రతను కాపాడటానికి ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ.. "భారతదేశాన్ని ఒక్కతాటిపైకి తెచ్చిన మహనీయుడు సర్దార్ వల్లభభాయ్ పటేల్. ఆయన ఆశయాలకు అనుగుణంగా దేశ రక్షణలో, అంతర్గత భద్రతలో మనం ఎల్లప్పుడూ ముందుంటామని " పేర్కొన్నారు. వ్యాస రచన పోటీల్లో కేటగిరి ప్రకారం ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్లు బాలయ్య, రాజు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వసీం ఫర్హానా,ఆర్ఐలు కార్తీక్, రాజిరెడ్డి, వెంకటేశ్వర్లు, రాజ్ కుమార్, రాంప్రసాద్, కృష్ణ, ఆర్ఎస్ఐలు మరియు పోలీస్ సిబ్బంది, మినిస్టీరియల్ సిబ్బంది పాల్గొన్నారు.







రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీల్లో రాణించాలి

పీపుల్స్‌డైరీ-హనుమకొండ : రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీల్లో రాణించాలని హనుమకొండ జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సెక్రెటరీ తాబేటి రాజేందర్, ఉపాధ్యక్షులు పెరుమాండ్ల సాంబమూర్తి కోరారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నిర్మల్ లో గల ఎన్టీఆర్ స్టేడియంలో నవంబర్ 1,2,3 వ తేదీల్లో నిర్వహించనున్న 12వ రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ (బాలికల-జూనియర్ విభాగంలో) ఛాంపియన్షిప్ పోటీలకు వెళుతున్న హనుమకొండ జిల్లా జట్టుకు క్రీడా దుస్తులను హనుమకొండలోని ఇండోర్ స్టేడియం ప్రాంగణంలో శనివారం మధ్యాహ్నం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. ఈ పోటీల్లో ప్రతిభను ప్రదర్శించి గెలుపొందడంతో పాటు జాతీయస్థాయికి ఎంపిక కావాలని సూచించారు. క్రీడాకారులు సమన్వయంతో ఆడి గెలుపొందాలని కోరారు. సాఫ్ట్ బాల్ క్రీడా అభివృద్ధికి కృషి చేస్తున్న ఫిజికల్ డైరెక్టర్లను, కోచ్ లను అభినందిస్తున్నట్లు ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర సాఫ్ట్ బాల్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ పిల్లి సాంబశివరావు హనుమకొండ జిల్లా జట్టు క్రీడాకారులకు శుభాకాంక్షలు.. అభినందనలు తెలిపారు. సాఫ్ట్ బాల్ క్రీడాకారులకు అసోసియేషన్ అండగా నిలుస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసోసియేషన్ జాయింట్ సెక్రటరీలు సుమలత, రాజేశ్వర్, ఫిజికల్ డైరెక్టర్లు సృజన మధు, సుష్మ, కిరణ్మయి, రాజేశ్వరి, ప్రసన్న, సృజన, సీనియర్ క్రీడాకారులు సందీప్, క్రీడాకారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

పీపుల్స్‌డైరీ
వరంగల్
ఆదివారం, 01 నవంబర్ 2026
సంపుటి : 18, సంచిక : 223

రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే కాంగ్రెస్ లక్ష్యం

- దివంగత మాజీ ప్రధానమంత్రి

ఇందిరాగాంధీ 42 వ వర్ధంతి వేడుక



కమలాపూర్ అక్టోబరు 31 (పీపుల్స్ డైరీ) : కమలాపూర్ మండల కేంద్రంలో డి సి సి అధ్యక్షులు ఇనుగాల వెంకట్రాంరెడ్డి హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వోడితల ప్రణవ్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మౌటం కుమారస్వామి ఆధ్వర్యంలో దేశంలో మొదటి మహిళా ప్రధానమంత్రి అయినటు వంటి ఇందిరా గాంధీ 42వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. భారతదేశమంటేనే ఇందిరా గాంధీ,ఇందిరా గాంధీ అంటేనే భారతదేశం అనే విధంగా గతంలోనే అనేక మంది మేధావులు కొనియాడిన గొప్ప నాయకురాలు అని గుర్తుచేశారు. దేశానికి మరపురాని సేవలందించిన ఆమెను కొనియాడారు. దేశంలో బ్యాంకుల జాతీయకరణ తో పాటు ప్రధానిగా అనేక విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చి, పేదలు, దళితులు, మైనారిటీల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించారని కొనియాడారు. ఆమె తీసుకువచ్చిన ఫలాలను నేడు దేశ ప్రజలు అనుభవిస్తున్నారని తెలిపారు. జవహర్‌లాల్ నెహ్రూ నుంచి నేటి రాహుల్ గాంధీ వరకు, వాళ్ల కుటుంబ నేపథ్యమంతా దేశాభివృద్ధి, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసమే పరితపించిందని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో రాహుల్ గాంధీని భారత ప్రధానమంత్రిని చేయడమే కాంగ్రెస్ పార్టీ ఏకైక లక్ష్యమని, ఇందిరా గాంధీ ఆశయాలను భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అలాగే, దేశ రక్షణ, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ పిలుపు మేరకు ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ నాయకుడు బాలసాని రమేష్, పోడేటి బిక్షపతి, కనక రత్నం, పాక చంద్రమౌళి, భాష బోయిన రమేష్ యాదవ్, కుమ్మరి శ్రీకాంత్, మాట్ల కళ్యాణ్, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడు రమేష్, బిక్షపతి, ప్రశాంత్ మండల కాంగ్రెస్ నాయకులు,

కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి పూర్వవైభవం తీసుకొచ్చిన వైద్య సిబ్బంది

- ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవానికి సకల సదుపాయాలు అందిస్తాం
- ఆస్పత్రిలో వైద్యుల కొరత లేదు
- తగిన వైద్య సిబ్బందిని సమకూర్చాం



కమలాపూర్ అక్టోబర్ 31 (పీపుల్స్ డైరీ) : కమలాపూర్ మండల పరిధిలోని ప్రభుత్వ దావాఖానలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కమలాపూర్‌లో ప్రసూతి వైద్య సేవలను అబ్సటీరిక్ సర్వీస్ తిరిగి ప్రారంభించడంతో పాటు, శనివారం రోజున మొదటి లోయర్ సెగ్మెంట్ సిజేరియన్ (ఎల్ఎస్ఎస్) శస్త్రచికిత్స ద్వారా ప్రసవాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు ఆసుపత్రి సిబ్బంది తెలియజేశారు. శనివారం ఉదయం 10:55 గంటలకు, గూడూరు గ్రామానికి చెందిన తాళ్లపల్లి మానస, భర్త ప్రశాంత్, వయస్సు 28 సంవత్సరాలు కాగా విజయవంతంగా మొదటి ఎల్ ఎస్ సి ఎస్ ప్రసవం నిర్వహించ బడింది.ఆమె 3.25 కిలోల బరువున్న ఆరోగ్యవంతమైన మగ శిశువుకు జన్మనిచ్చింది . తల్లి,శిశువుకు వైద్య బృందం ఆధ్వర్యంలో అవసరమైన వైద్య సేవలు అందించారు. ఈ శస్త్రచికిత్స డి సి హెచ్ ఎస్ డాక్టర్ వంశీకృష్ణ, పర్యవేక్షణలో, గైనకాలజిస్ట్ డాక్టర్ ప్రణీత, అనస్థీషియా లజిస్ట్ డాక్టర్ కిషన్,సహకారంతో విజయవంతంగా నిర్వహించారు. శిశువుకు అవసరమైన వైద్య పర్యవేక్షణను పీడియాట్రిషియన్ డాక్టర్ వంశీకృష్ణ అందించినట్లు తెలియజేశారు .ఈ పునఃప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన డి యం హెచ్ ఓ డాక్టర్ అప్పయ్య ,సి ఎస్ ఆర్ ఎం ఓ, పరకాల డాక్టర్ నారాయణరెడ్డి,డీ వై .సి ఎస్ ఆర్ ఎం ఓ,హుజూ రాబాద్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి.ఈ కార్యక్రమంలో పాల్గొన్నరు వైద్యులు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ చందు నాయక్ , ఆర్ ఎం ఓ డాక్టర్ రవి ,డాక్టర్ వి. రవి ప్రవీణ్ రెడ్డి,డాక్టర్ అపర్ణ,డాక్టర్ స్వప్న,డాక్టర్ వరుణ్,డాక్టర్ ప్రవణ్య,డాక్టర్ స్నేహ,నర్సింగ్ ఆఫీసర్లు, ఓటి టెక్నీషియన్, కంటింజెంట్ కార్మికులు కమలాపూర్ సి హెచ్ సి లో ప్రసూతి వైద్య సేవల పునఃప్రారంభం, మొదటి ఎల్ ఎస్ సి ఎస్ శస్త్రచికిత్స ద్వారా ప్రసవం విజయవంతంగా నిర్వహించడం ఆరోగ్య సేవల అభివృద్ధిలో ఒక ముఖ్యమైన మైలురాయి.ఈ కార్యక్రమం ద్వారా కమలాపూర్ పరిసర గ్రామాల ప్రజలకు మెరుగైన ప్రసూతి, అత్యవసర వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి వైద్య బృందం తెలియజేసింది.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరుగా ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలి

- కరువు నివారణలో ప్రభుత్వ నిర్లక్ష్యం..
- రైతులు, సింగరేణి కార్మికులు, నిరుద్యోగులకు తీరని అన్యాయం
- బి ఆర్ ఎస్ పార్టీలో చేరిన యువత
- పార్టీ బలోపేతానికి కృషి చేయాలి.
- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి,



భూపాలపల్లి అక్టోబర్ 31 పీపుల్స్ డైరీ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని,పాలనపై దృష్టి పెట్టకుండా డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతోందని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి తీవ్రంగా విమర్శించారు. శనివారం భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 16,28 వార్డులు రాంనగర్, సుభాష్ కాలనికి చెందిన దాదాపు 100 మంది యువకులు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరరు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వారికీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జీ, ఒడిసిఏంఎస్ మాజీ చైర్మన్ రామస్వామి నాయక్ మరియు భూపాలపల్లి పట్టణ బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్థాపించిన స్వేరో సంస్థ యొక్క ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నవంబర్ 22న హన్మకొండలోని కాళోజి కళాక్షేత్రంలో నిర్వహిస్తున్న సందర్భంగా ఇట్టి కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు.

మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ...

అనేక సంవత్సరాలు ఈ దేశాన్ని, ఈ రాష్ట్రాన్ని పరిపాలన చేసిన చరిత్ర మాది మాకు ఒక్క అవకాశం ఇవ్వమని కోరితే, ప్రజలు వారికీ అవకాశం ఇచ్చారు. అవకాశం ఇస్తే అభివృద్ధి చేయాల్సింది పోయి, అధికార దుర్వినియోగం చేస్తున్నరన్నారు.గతంలో సహకార, మార్క్‌ఫెడ్, సొసైటీలకు ఎన్నికలు నిర్వహించి ప్రజాస్వామ్యబద్ధంగా పాలన సాగేదని, ప్రస్తుతం పదవీకాలం ముగిసినప్పటికీ ఎన్నికలు నిర్వహించకుండా నామినేటెడ్ విధానాన్ని తీసుకురావడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత పెరుగుతోందనే భయంతోనే ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం వెనుకడుగు వేస్తోందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర పరిపాలనపై దృష్టి పెట్టకుండా తరచూ ఢిల్లీ పర్యటనలు చేస్తున్నారని, రాష్ట్రంలో అనేక సమస్యలు పేరుకుపోయినా వాటిని పరిష్కరించే చిత్తశుద్ధి ప్రభుత్వానికి లేదన్నారు.ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటనలు, రాజకీయ విమర్శలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ప్రస్తుత కరువు పరిస్థితులు ప్రకృతి వైపరీత్యాల వల్ల మాత్రమే ఏర్పడినవి కావని, ముందస్తు ప్రణాళికలు లేకపోవడం, సాగునీటి నిర్వహణలో ప్రభుత్వ నిర్లక్ష్యం కూడా ప్రధాన కారణమని అన్నారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు ముందుగానే హెచ్చరించినప్పటికీ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోలేదన్నారు.గోదావరి జలాలను సమర్థవంతంగా వినియోగించి, కాళేశ్వరం ప్రాజెక్టు మోటార్ల ద్వారా మల్లన్నసాగర్, ఎల్ఎండీ, మిడ్ మానేరు, శ్రీరాంసాగర్ వంటి జలాశయాలకు నీటిని తరలించి ఉంటే కరువు తీవ్రతను తగ్గించే అవకాశం ఉండేదని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో రాజకీయ కక్షతో వ్యవహరిస్తూ, ప్రాజెక్టు మరమ్మతులను సకాలంలో చేపట్టకపోవడం వల్ల రైతులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు.కరువు పరిస్థితులపై ముందుగానే అఖిలపక్ష సమావేశం నిర్వహించి, నిపుణుల సలహాలతో తాగునీరు, పశుగ్రాసం, ఆహార ధాన్యాలు, నిత్యావసర వస్తువులు, ఉపాధి హామీ పనులపై కార్యాచరణ రూపొందించాల్సి ఉండేదని అన్నారు. కరువు తీవ్రత పెరిగిన తర్వాత సమావేశాలు నిర్వహించడం కేవలం కంటితుడుపు చర్య మాత్రమేనని విమర్శించారు. భూపాలపల్లి జిల్లాలో 12 మండలాలు ఉండగా, కరువు మండలాల ప్రకటనలో అర్హత ఉన్న ప్రాంతాలను పక్కనపెట్టి రాజకీయ ప్రాతినిధ్యాలు, మంత్రుల సూచనల మేరకు ఎంపిక చేశారని ఆరోపించారు. రైతులకు న్యాయం జరిగేలా కరువు మండలాల ఎంపికను పారదర్శకంగా చేపట్టాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో 550 ఎకరాల భూమికి సంబంధించిన సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ముఖ్యమంత్రి చేస్తున్న ప్రకటనలు ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని అన్నారు.

హైడ్రా, ఫ్యూచర్ సిటీ, మూసీ సుందరీకరణ వంటి అంశాల పేరుతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అభివృద్ధి పేరుతో ప్రజలకు నష్టం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. రోడ్డు విస్తరణలో ఇళ్లు కోల్పోయిన బాధితులకు, చిరు వ్యాపారులకు తగిన పరిహారం, ప్రత్యామ్నాయ స్థలాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

సింగరేణి ప్రాంతంలో కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికులకు మెడికల్ బోర్డుల ద్వారా న్యాయం చేయడంలో నిర్లక్ష్యం వహిస్తోందని, తీవ్రమైన అనారోగ్య సమస్యలున్న వారిని కూడా అన్‌ఫిట్‌గా ప్రకటించకుండా సర్ఫేస్ విధుల్లో కొనసాగించడం కార్మికుల జీవితాలతో చెలగాటమాడటమేనని అన్నారు. సింగరేణి లాభాల పంపిణీలోనూ కార్మికులకు తగిన న్యాయం జరగడం లేదని పేర్కొన్నారు. రైతులు, నిరుద్యోగ యువత, మహిళలు, సింగరేణి కార్మికులు ఇలా అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లుతోందని అన్నారు.అదే విధంగా రానున్న వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవడానికి అర్హులైన ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఓటరు నమోదు ప్రక్రియలో పట్టభద్రులు స్వయంగా ముందుకు వచ్చి తమ విద్యార్హత ధ్రువపత్రాలను సమర్పించి, సంబంధిత అధికారుల ద్వారా ప్రక్రియ పూర్తి చేసుకోవాలని సూచించారు. నవంబర్ 6వ తేదీ ఓటరు నమోదు చివరి తేదీ కావడంతో ఇంకా నమోదు చేసుకోని పట్టభద్రులు వెంటనే ఓటు నమోదు చేసుకోవాలని కోరారు.బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇప్పటికే క్షేత్రస్థాయిలో పట్టభద్రులను కలిసి అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు.

ప్రతి గ్రాడ్యుయేట్ ఓటు నమోదు చేసుకోవాలి-పట్టభద్రులకు కాంగ్రెస్ నాయకుల పిలుపు



పరకాల, అక్టోబర్ 31 (పీపుల్స్ డైరీ): త్వరలో జరగనున్న నల్లగొండ--వరంగల్--ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి గ్రాడ్యుయేట్ తప్పనిసరిగా ఓటు హక్కును నమోదు చేసుకోవాలని 2వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొచ్చు రాజు పిలుపునిచ్చారు. గత పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసిన వారు సైతం నవంబర్ 6వ తేదీలోపు తిరిగి ఓటరుగా నమోదు చేసుకోవాలని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు బొచ్చు చందర్ కోరారు. గతంలో ఓటరుగా నమోదు ఉన్నప్పటికీ ఈసారి నూతనంగా నమోదు చేసుకోవాల్సిన అవసరం ఉందని, లేకపోతే ఓటరు జాబితాలో పేరు ఉండకపోవచ్చని తెలిపారు. 2023 నవంబర్ 1 నాటికి డిగ్రీ, డిప్లొమా లేదా ఇతర అర్హత కలిగిన పట్టభద్రులు తమ ఓటు హక్కును నమోదు చేసుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని కాంగ్రెస్ పార్టీ 2వ వార్డు ఇందిరమ్మ కమిటీ సభ్యులు బొచ్చు అనిల్ కోరారు. ఈ ఓటు నమోదు కార్యక్రమంలో బొచ్చు భరత్ చంద్ర, బొచ్చు తేజ తదితరులు పాల్గొన్నారు.

బుగులోని జాతరలో దుకాణ సముదాయ బహిరంగ వేలం

కొబ్బరి కాయలు,లడ్డు పులిహోర ద్వారా రూ.3.96 లక్షలు..



రేగొండ, అక్టోబర్ 31 పీపుల్స్ డైరీ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం తిరుమలగిరి గ్రామ శివారు ప్రాంతంలో వెలసిన శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర బ్రహ్మోత్సవాలు నవంబర్ 23 నుండి 27 వరకు అత్యంత వైభవంగా జరగనుంది.జాతర బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శనివారం జాతర ప్రాంగణంలో ఈఓ బిళ్ళ శ్రీనివాస్,దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్,ఆధ్వర్యంలో కొబ్బరి కాయలు, లడ్డు పులిహోర అమ్ముకొనుటకు వేలం పాటలు నిర్వహించారు. లడ్డూ, పులిహోర ప్రసాదాల విక్రయ హక్కు రూ. 2,31,000, కొబ్బరికాయలు, పూజా సామగ్రి విక్రయ హక్కు రూ. 1,65,000 వేలంలో వచ్చాయని ఈ ఓ శ్రీనివాస్ తెలిపారు. రూ. 3,96,000 ఆదాయం సమకూరిందనీ గత ఏడాదితో పోలిస్తే ఈసారి రూ. 93,000 అదనపు ఆదాయం సమకూరిందన్నారు.ఈ కార్యక్రమంలో, జాతర చైర్మన్ రమణారెడ్డి, గ్రామ సర్పంచ్ చల్లగురుగుల సుదర్శన్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నిమ్మల విజేందర్, ఉప సర్పంచ్ ఆకుతోట తిరుపతి, మాజీ చైర్మన్ రొంటాల వెంకటస్వామి, మాజీ ఎంపీటీసీ గంట గోపాల్, జాతర పురోహితుడు కుమ్మచలం వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు పల్నాటి శ్రీను, రొంటాల రఘుపతి, తిరుపతి తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బీసీ జేఏసీ ఉమ్మడి ఖమ్మం జిల్లా అబ్జర్వర్‌గా బుర్ర సోమేశ్వర్ గౌడ్ నియామకం



మణుగూరు: తెలంగాణ బీసీ జేఏసీ జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నూతన కమిటీల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైంది. గతంలో రద్దు చేసిన రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామస్థాయి పదవులను తిరిగి భర్తీ చేసేందుకు 33 జిల్లాల్లో కమిటీలను ఏర్పాటు చేయాలని కేంద్ర కమిటీ నిర్ణయించింది. ఇందులో భాగంగా ఉమ్మడి జిల్లాల వారీగా అబ్జర్వర్ల నియామకం చేపట్టారు. అక్టోబర్ 29 రాత్రి 11:09 గంటలకు విడుదల చేసిన అధికారిక ప్రకటనలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు నలుగురు అబ్జర్వర్లను నియమించారు.ఈ నియామకంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలానికి చెందిన బుర్ర సోమేశ్వర్ గౌడ్ కు అవకాశం దక్కింది. ప్రస్తుతం రాష్ట్ర కార్యదర్శిగా, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జిగా కొనసాగుతున్న ఆయన సేవలను, అనుభవాన్ని గుర్తించి అబ్జర్వర్‌గా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని ఆయన తెలిపారు.

నవంబర్ 3న కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి ఆలయ హుండీ లెక్కింపు



భీమదేవరపల్లి, అక్టోబర్ 31 (పీపుల్స్ డైరీ) : కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి దేవస్థానంలో నవంబర్ 3న ఉదయం 10 గంటలకు హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ పి. కిషన్‌రావు తెలిపారు.ఆలయ ప్రాంగణంలో నిర్వహించే ఈ హుండీ లెక్కింపు కార్యక్రమానికి సంబంధిత అధికారులు, సిబ్బంది హాజరుకానున్నారని పేర్కొన్నారు. లెక్కింపు ప్రక్రియను పూర్తి పారదర్శకతతో నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు ఈఓ తెలిపారు.హుండీ లెక్కింపును పరిశీలించేందుకు ఆసక్తి కలిగిన భక్తులు, ప్రజలు పాల్గొనవచ్చని ఆయన కోరారు.

ఇందిరమ్మ ఇండ్ల కోసం గ్రామపంచాయతీ ఎదుట ధర్నా నిరసన

బొమ్మకల్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులపై బాధితులకు బీఆర్ఎస్ నాయకుల సంఘీభావం



సైదాపూర్ అక్టోబర్ 31 (పీపుల్స్ డైరీ) : సైదాపూర్ మండలం బొమ్మకల్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల విషయంలో తలెత్తిన సమస్యలపై బాధితులకు బీఆర్ఎస్ నాయకులు తమ సంఘీభావాన్ని తెలియజేశారు.బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్ , బొమ్మకల్ గ్రామ మాజీ సర్పంచులు ప్రకాశ్ రెడ్డి ఇందిరా సుధీర్ బొమ్మకల్ బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు శ్రావణ్, రాకేష్, అంజి, రంజిత్ తదితరులు పాల్గొని బాధితులకు తమ మద్దతును తెలియజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు న్యాయం జరగాలని ఆకాంక్షించారు. గ్రామంలో ఇళ్ల కేటాయింపుల విషయంలో తలెత్తిన సమస్యలను సంబంధిత అధికారులు పరిశీలించి, పారదర్శకంగా విచారణ జరిపి అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలని కోరారు.బాధితుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వారికి న్యాయం జరిగేలా తమ వంతు కృషి చేస్తామని నాయకులు తెలిపారు.

పీపుల్స్‌డైరీ
వరంగల్
ఆదివారం, 01 నవంబర్ 2026
సంపుటి : 18, సంచిక : 223
4

ఎంఐఎం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడికి ఘన సన్మానం

సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్‌ను ఆత్మీయంగా సత్కరించిన ముజాహిద్ హుస్సేన్



హుజురాబాద్ అక్టోబర్ 31, (పీపుల్స్ డైరీ) : ఎంఐఎం పార్టీ కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్‌కు హుజురాబాద్ ముస్లిం మేనేజ్‌మెంట్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఎంఐఎం పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

ముస్లింల సమస్యలపై నిరంతరం పోరాడాలి : ఈ సందర్భంగా మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ.. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో ముస్లింలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నూతన జిల్లా అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. ముస్లిం మైనారిటీల సమస్యలపై నిరంతరం స్పందిస్తూ, వారి హక్కుల పరిరక్షణ కోసం కృషి చేయాలని ఆకాంక్షించారు.

వక్ఫ్ బోర్డు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి : ముఖ్యంగా వక్ఫ్ బోర్డుకు సంబంధించిన సమస్యలు, ఇతర మైనారిటీ సంక్షేమ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జిల్లాలోని ముస్లింల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ప్రజా సమస్యలపై నిరంతరం అందుబాటులో ఉంటూ ముస్లిం సమాజానికి అండగా నిలవాలని పేర్కొన్నారు. ఈ ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో జమియతుల్ ఉలమా హుజురాబాద్ అధ్యక్షుడు హాఫిజ్ ఇమ్రాన్ బేగ్‌తో పాటు పలువురు ప్రముఖులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

సీపీఐని గ్రామస్థాయిలో బలోపేతం చేయాలి

సీపీఐ మండల కార్యదర్శి వెల్పుల శ్రీనివాస్.



కోహెడ అక్టోబర్ 31 (పీపుల్స్ డైరీ) : కోహెడ మండల కేంద్రంలో సీపీఐ మండల కార్యదర్శి వెల్పుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ సీపీఐ పార్టీని మండలవ్యాప్తంగా మరింత బలోపేతం చేయాలని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటాలునిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేస్తూ గ్రామస్థాయి నుంచి బూత్ స్థాయి వరకు పార్టీ నిర్మాణాన్ని పటిష్టం చేయాలని, ప్రజలకు జరుగుతున్నఅన్యాయాలు,అక్రమాలనుఅరికట్టేందుకు ప్రజా ఉద్యమాలను ముందుకు తీసుకెళ్లాలని అన్నారు.ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ చరిత్రను, ప్రజా పోరాటాల్లో పార్టీ నిర్వహించిన కీలక పాత్రను, సాధించిన విజయాలను ఆయన గుర్తుచేశారు. ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ఎర్రజెండా నేటికీ ప్రజల పక్షాన నిలుస్తోందని పేర్కొన్నారు. గతంలో మాదిరిగానే నేటికీ కార్మికులు, కర్షకులు, పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం సీపీఐ తన పోరాటాన్ని కొనసాగిస్తుందని తెలిపారు.ఈ సమావేశం లో సీపీఐ మండల సహాయ కార్యదర్శి బొనగిరి శంకర్, సీనియర్ నాయకులు బండారి లక్ష్మణ్, మహేందర్ రెడ్డి, తాళ్లపల్లి ఎల్లయ్య గౌడ్, చింతలపల్లి బాలరెడ్డి, జాగిరి బలయ్య, చిట్యాల శేఖర్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి కందుకూరి మహేష్, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి రాసూరి యుగేందర్, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, ఎర్ర శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల బాధితులకు బీఆర్ఎస్ నేతల బాసట

అర్హులైన పేదలందరికీ న్యాయం చేయాలని డిమాండ్



సైదాపూర్ అక్టోబర్ 31 (పీపుల్స్ డైరీ) : సైదాపూర్ మండలం బొమ్మకల్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో తలెత్తిన సమస్యలతో నష్టపోయిన బాధితులకు బీఆర్ఎస్ నాయకులు సంఘీభావం తెలిపారు. పార్టీ మండల అధ్యక్షుడు చెల్మెల్ల రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు బాధితులను కలిసి తమ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరగాలని డిమాండ్ చేశారు. గ్రామంలో ఇళ్ల కేటాయింపుల విషయంలో నెలకొన్న లోపాలను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. పారదర్శకంగా విచారణ జరిపి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. బాధితుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, వారికి న్యాయం జరిగేలా తమ వంతు కృషి చేస్తామని నాయకులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పైడిపల్లి రవీందర్ గౌడ్, గ్రామ మాజీ సర్పంచులు ప్రకాశ్ రెడ్డి, సుధీర్, యువజన నాయకులు శ్రావణ్, రాకేష్, అంజి, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ వేడుకలు

- **భూపాలపల్లి ఏరియాలో అన్ని మైన్స్ పై**
- **జెండాలు ఆవిష్కరించిన ఏఐటీయూసీ నాయకులు**



భూపాలపల్లి అక్టోబర్ 31 పీపుల్స్ డైరీ : ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రం లోని ఏఐటీయూసీ కొమరయ్య భవన్లో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాతరాజు సతీష్, జిల్లా అధ్యక్షుడు మోటపలుకుల రమేష్ ఆధ్వర్యంలో 10 6వ వేడుకలను జెండా ఎగరవేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. భూపాలపల్లి ఏరియాలోని అన్ని బొగ్గు గనులపై ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేటీకే 1 ఇంక్లైన్ లో ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి జి శ్రీనివాస్, ఫిట్ సెక్రటరీ సదయ్య ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కేటీకే ఓసి 2లో ఫిట్ సెక్రటరీ కరిముల్లా ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. కేటీకే 5లో ఇంక్లైన్లో ముఖ్యఅతిథిగా బ్రాంచ్ కార్యదర్శి రమేష్ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ ఆసిఫ్ పాషా, ఫిట్ కార్యదర్శి వి రాజేందర్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. కేటీకే 6 లో ఫిట్ కార్యదర్శి పి శ్రీనివాస్ జెండా ఆవిష్కరించి వేడుకలు నిర్వహించారు. క్వాలిటీ విభాగం నుండి ధార పోషయ్య ఆధ్వర్యంలో ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. అదేవిధంగా వర్క్ షాప్ లో ఏరియా హాస్పిటల్ లో ఏఐటీయూసీ బ్రాంచ్ కమిటీ నాయకులు తాళ్ల పోశం, ఫిట్ కార్యదర్శిలు ఎన్ రమేష్, డి శ్రీనివాస్, ఎస్ అండ్ పిసీ లో సాంబయ్య ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జి సుధాకర్ రెడ్డి, సిపిఐ నాయకులు కుడుదుల వెంకటేష్ వేముల శ్రీకాంత్, నేరెళ్ల జోసెఫ్, పొన్నగంటి లావణ్య, భీమనాథుని సత్యనారాయణ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్లలో జరిగిన అవకతవకలను వెంటనే సవరించాలి

- **అధికారులు వెంటనే ఈ అంశం పై స్పందించి ఇందిరమ్మా ఇండ్లు ఏ ప్రతిపాధికానా లబ్దిదారులని ఎంపిక చేశారో మండల ప్రజలకు తెలిపాలి**
- **అధికారులు సర్వే పేరుతొ గ్రామంలోకి వస్తే ఊరుకోనే పరిస్థితి లేదు**
- **నిరాశగా వెనుతిరుగల్సిన పరిస్థితి గ్రామాలలో ఏర్పడుతుందిలి**
- **ఈ సమస్య జటిలం కాకముందే వెంటనే స్పందించి అధికారులు లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ నీ పునఃపరశీలన చేయాలి**
- **చాడ ప్రకాష్ రెడ్డి సాసైటీ డైరెక్టర్ రాయికల్**



సైదాపూర్ అక్టోబర్ 31 (పీపుల్స్ డైరీ) : ప్రస్తుతం రెండవ విడుత ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియలో చాలా అవకతవకలు జరిగినయి వెంటనే అధికారులు స్పందించి ఎంపిక ప్రక్రియ నీ పునఃపరశీలన చేయాలి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి దాదాపు 3 సంవత్సరాలు గడిచిన ఇప్పడివరకు ఒక్క విడుత ఇందిరమ్మ ఇండ్లని ఎంపిక చేసి ప్రస్తుతం రెండవ విడుత ఇందిరమ్మ ఇండ్లని ఎంపిక చేసినట్లు తెలుస్తుంది. ప్రస్తుతం రెండవ విడుత ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు ఎంపిక ఎటువంటి ప్రమాణాలు పాటించకుండా కేవలం ఇందిరమ్మ కమిటీ వాళ్ళు ఎంపిక చేసిన ఇండ్లను మాత్రమే అధికారులు తుది జాబితాలో చేర్చినట్లు సమాచారం. ఈ ప్రభుత్వం ఏర్పడినా నటినుండి ఇప్పడివరకు అధికారులు ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ అంటూ అధికారులు నాలుగు సార్లు సర్వే చేయడం జరిగింది ఇందులో మా1 లిస్ట్,అని మా2 లిస్ట్ అని మా3 లిస్ట్ అని పై విధంగా లిస్టులో తయారు చేస్తూ లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ కొన్ని స్పష్టమైన మార్గదర్శకాలను ప్రవేశపెట్టారు కానీ ఎటువంటి మార్గదర్శకాలను లెక్కచేయకుండా కేవలం ఎటువంటి చట్టపరమైన హక్కులు లేని ఇందిరమ్మ కమిటీ వాళ్లు పంపిన జాబితానే అధికారులు తుది జాబితాగా వెలువరించడం చాలా దురదృష్టకరం ఒకవేళ ఇందిరమ్మ కమిటీ వాళ్ళే ఫైనల్ చేసిన ఇండ్లు మంజూరు అవుతాయని అంటే ఈ అధికారులు ఎందుకు ఈ సర్వేలు ఎందుకు లబ్దిదారును ఊరికే పిలుస్తూ ఫోటోలు తీస్తూ సమయం అంత ఎందుకు వృధా చేసినట్లు లబ్దిదారుల సమయం వృధా చేసినారు అధికారుల సమయం వృధా చేసినారు చివరగా ఇందిరమ్మ కమిటీ వాళ్లే పంపిన లిస్టును ఫైనల్ చేస్తున్నారు. ఇందిరమ్మ కమిటీకి ఎటువంటి చట్టపరమైన హక్కులున్నాయి కమిటీ యొక్క విధివిధానాలైంది అధికారులు స్పష్టం చేయాలి. ఒకవేళ కమిటీకి ఏమైనా హక్కులు ఉంటే లబ్ధిదారుల వివరాలను కేవలం సూచించే అటువంటి హక్కే ఉంటుంది ఎంపిక చేయవలసినటువంటి హక్కు ఉండదు . రాజ్యాంగాన్ని కాపాడాల్సిన అధికారులే ఈరోజు వాళ్ళు ఇచ్చిన లిస్టు నే ఫైనల్ చేస్తుంటే అధికారులు కమిటీ వాళ్ళు కలిసి అసలైన లబ్ధిదారులకు అన్యాయం చేస్తున్నారు. ఒకవేళ ఉన్నతాధికారులం(గెజిటెడ్) అంటూ గ్రామాలలోకి వచ్చి ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియపై సర్వే చేస్తామంటే ఊరుకునే పరిస్థితి లేదు మీరు తీసుకొని వచ్చే లిస్టు సర్వే చేయడం ఏంటి గ్రామంలో అన్ని కుటుంబాలను సర్వే చేసి పథకం రూపకల్పన లో సూచించిన ఎంపిక ప్రక్రియ ప్రమాణాలతో సర్వే చేసి అసలైన లబ్ధిదారులు మాత్రమే జాబితాలో చేర్చాలి లేనిచో ఉన్నతాధికారులను గ్రామాలలోకి రానివ్వము మీరు దొంగ చాటుగా వచ్చి చేసినట్టు చేసిన ఏ అధికారి చేసిందో వివరాలు తెలుసుకుంటాం తప్పకుండా అధికారుల యొక్క ఆఫీసులో ముందు ధర్నాలకు దిగుతాం దయచేసి లబ్ధిదారుల ఎంపిక అనేది పారదర్శకంగా ఉండాలని మేము డిమాండ్ చేస్తున్నాం

ఇందిరాగాంధీ త్యాగాలు దేశానికి స్ఫూర్తిదాయకం-ఎమ్మెల్యే గండ్ర

- **దేశ ఐక్యత, సమగ్రత కోసం ఆమె చేసిన సేవలు చిరస్మరణీయం**
- **వర్ధంతి సందర్భంగా ఘన నివాళు లర్పించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



రేగొండ, అక్టోబర్ 31 పీపుల్స్ డైరీ: భారత మాజీ ప్రధానమంత్రి, ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా రేగొండ మండల కేంద్రంలో ఆమె విగ్రహానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ దేశానికి అందించిన సేవలను, ఆమె త్యాగాలను ఎమ్మెల్యే స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం ఇందిరాగాంధీ చేసిన కృషి భారత చరిత్రలో చెరగని ముద్ర వేసిందని అన్నారు. దేశ ప్రధానమంత్రిగా ఆమె తీసుకున్న సాహసోపేత నిర్ణయాలు దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించాయని పేర్కొన్నారు. ప్రత్యేకంగా పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ఇందిరాగాంధీ ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. సామాజిక, ఆర్థిక అసమానతలను తగ్గించేందుకు ఆమె చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పు తీసుకొచ్చాయని అన్నారు. దేశ ప్రయోజనాల కోసం ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొని, చివరకు దేశం కోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహానేత ఇందిరాగాంధీ అని ఎమ్మెల్యే కొనియాడారు. ఆమె ధైర్యం, నాయకత్వ లక్షణాలు, ప్రజాసేవా స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఇందిరా గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆమెకు ఇచ్చే నిజమైన నివాళి అని ఎమ్మెల్యే అన్నారు. ప్రజాస్వామ్య విలువలు, లౌకికవాదం, దేశ సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపుని చ్చారు. ఇందిరాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం, దేశం కోసం ఆమె చేసిన సేవలను నాయకులు, కార్యకర్తలు స్మరించుకు న్నారు.ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ నేతలు నాయకులు పాల్గొన్నారు..

కల్తీ పాలు తయారీ కేంద్రాలను తక్షణమే సీజ్ చేయాలి

- **నోటీసులతో సరిపెట్టకుండా కఠిన చర్యలు తీసుకోవాలి:**
- **తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్**



భీమదేవరపల్లి, అక్టోబర్ 31 (పీపుల్స్ డైరీ): కెమికల్స్‌తో కృత్రిమ పాలు తయారు చేస్తున్నారనే ఆరోపణలు ఆందోళన కలిగిస్తున్నాయని, ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడే కల్తీ వ్యాపారాన్ని అరికట్టేందుకు అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ డిమాండ్ చేశారు. ప్రతిరోజూ చిన్నారుల నుంచి వృద్ధుల వరకు లక్షలాది మంది పాలను వినియోగిస్తున్నారని, ఈ అవసరాన్ని ఆసరాగా చేసుకుని కొందరు అక్రమార్కులు కెమికల్స్‌తో కల్తీ పాలు తయారు చేయడం తీవ్రంగా పరిగణించాల్సిన అంశమన్నారు. కల్తీ పాలు, ఆహార పదార్థాల వినియోగం ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. పాలు మాత్రమే కాకుండా హోటళ్లు, స్వీట్‌హౌస్‌లు, బిర్యానీ సెంటర్లు, బార్ అండ్ రెస్టారెంట్లు, ఇతర ఆహార విక్రయ కేంద్రాల్లో మసాలా దినుసులు, వంట నూనెలు తదితర ఆహార పదార్థాల నాణ్యతపై కూడా నిరంతర తనిఖీలు నిర్వహించాలని అన్నారు.కల్తీ ఆహారం విక్రయిస్తున్నట్లు నిర్ధారణ అయిన సంస్థలకు కేవలం నోటీసులు జారీ చేసి వదిలేయకుండా, చట్టప్రకారం తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రకాష్ కోరారు.కెమికల్స్‌తో కల్తీ పాలు తయారు చేసే కేంద్రాలను గుర్తించి తక్షణమే సీజ్ చేయాలి.కల్తీకి పాల్పడుతున్న వ్యక్తులు, వ్యాపారులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.కల్తీ ఆహారం విక్రయిస్తున్న దుకాణాలు, హోటళ్లు, స్వీట్‌హౌస్‌లు, బిర్యానీ సెంటర్లపై తనిఖీలు ముమ్మరం చేయాలి.పాలు, నూనెలు, మసాలా దినుసులు తదితర ఆహార పదార్థాల నాణ్యతను క్రమం తప్పకుండా పరీక్షించాలి.ప్రమాదకరమైన, అనుమతిలేని కెమికల్స్ విక్రయాలు, వినియోగంపై కఠిన నిఘా ఏర్పాటు చేయాలి.రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ సేఫ్టీ అధికారుల సంఖ్యను పెంచి నిరంతర తనిఖీలు నిర్వహించాలి.కల్తీ ఆహారం వల్ల ప్రజారోగ్యానికి హాని కలిగించిన వారిపై ఆధారాలతో కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి. ప్రజలు కల్తీపై ఫిర్యాదు చేసేందుకు ఫిర్యాదు వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేయాలి.ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వాల ప్రధాన బాధ్యత అని, ఆహార భద్రత విషయంలో నిర్లక్ష్యం చేయకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి కల్తీని అరికట్టాలని చెప్యాల ప్రకాష్ డిమాండ్ చేశారు.

విద్యార్థుల భద్రతే లక్ష్యంగా షీ టీం, భరోసా-ఎస్సార్ డిజి హైస్కూల్లో అవగాహన కార్యక్రమం

భూపాలపల్లి అక్టోబర్ 31 పీపుల్స్ డైరీ.. భూపాలపల్లి ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని ఎస్సార్ డిజి హైస్కూల్లో షీ టీం, భరోసా సంయుక్తంగా విద్యార్థినీ, విద్యార్థులకు మహిళా భద్రత, బాలల రక్షణ, సైబర్ నేరాలు, మానవ అక్రమ రవాణాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా షీ టీం ఎస్సై స్వప్న కుమారి షీ టీం విధులు, మహిళలు, బాలికలకు అందించే రక్షణ సేవలు, గుడ్ టచ్--బ్యాడ్ టచ్, ఫోక్సో చట్టం, బాలల హక్కుల గురించి వివరించారు. సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, అనుమానాస్పద లింకులు, ఓ టి పి ల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు.విద్యార్థులు సైబర్ నేరాలు, గంజాయి వంటి మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కలిగి ఉండాలని, తమ పరిసరాల్లో ఏవైనా



అనుమానాస్పద కార్యకలాపాలు గమనించినా వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమాచారం అందించే విద్యార్థుల వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని తెలిపారు.మహిళలు, బాలికలు వేధింపులకు గురైనప్పుడు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని, అత్యవసర సమయాల్లో షీ టీం 8712658162, పోలీస్ అత్యవసర నంబర్ 112, సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 నంబర్లను సంప్రదించాలని సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన సందేహాలను పోలీసులు నివృత్తి చేశారు. విద్యార్థులు అప్రమత్తంగా ఉంటూ, తమ పరిసరాల్లో జరిగే అసాంఘిక కార్యకలాపాలు, నేరాలకు సంబంధించిన సమాచారాన్ని వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. విద్యార్థుల భద్రత, బాలల హక్కుల పరిరక్షణకు పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, షీ టీం, భరోసా సిబ్బంది పాల్గొన్నారు.

నాటు తుపాకులతో అడవి జంతువుల వేటకు యత్నం

- **ముగ్గురు వేటగాళ్ల అరెస్ట్ -- రెండు నాటు తుపాకులు, మందుగుండు సామగ్రి స్వాధీనం**
- **అడవిలో తుపాకుల మోత వన్యప్రాణుల వేటగాళ్లకు అడ్డుకట్ట**

దమ్మపేట, అక్టోబర్ 31(పీపుల్స్ డైరీ) : అడవి జంతువుల ప్రాణాలతో చెలగాటమాడుతూ అక్రమ వేటకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులను దమ్మపేట పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రెండు నాటు తుపాకులతో పాటు మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకు న్నారు. అటవీ ప్రాంతాల్లో వన్యప్రాణులను లక్ష్యంగా చేసుకుని కొంతకాలంగా సాగిస్తున్న అక్రమ వేట కార్యకలాపాలపై పోలీసులు చర్యలు చేపట్టారు.

చెన్నువారిగూడెం శివారులో పోలీసుల దాడులు

దమ్మపేట మండలం చెన్నువారిగూడెం గ్రామ శివారు ప్రాంతంలో నాటు తుపాకులతో అడవి జంతువులను వేటాడేందుకు వెళ్తున్న క్రమంలో కారం నాగేంద్రబాబు (34), కారం చిట్టిబాబు (27), మోడియం సురేంద్రబాబు (25) అనే ముగ్గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.విచారణలో భాగంగా వారు గత కొంతకాలంగా తమ వద్ద ఉన్న నాటు తుపాకులతో సమీప అటవీ ప్రాంతాల్లో అడవి జంతువులను వేటాడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. రెండు నాటు తుపాకులు సహా భారీగా సామగ్రి స్వాధీనం



పోలీసులు స్వాధీనం చేసుకున్న వస్తువులు:

రెండు నాటు తుపాకులు – సుమారు 100 గ్రాముల నల్లమందు (గన్ పౌడర్) – 37 చిన్న ఇనుప గుండ్లు – ఇతర మందుగుండు సామగ్రి ఈ కేసుకు సంబంధించి మరో నిందితుడు పెనుబల్లి శ్రీను ఇప్పటికే దమ్మపేట పోలీస్ స్టేషన్‌లో నమోదైన మరో కేసులో అరెస్టయి ప్రస్తుతం జైలులో ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు.

వన్యప్రాణుల వేటకు పాల్పడితే కఠిన చర్యలు

అడవి జంతువులను వేటాడటం, వాటి మాంసాన్ని అక్రమంగా విక్రయించడం చట్టరీత్యా నేరమని పోలీసులు స్పష్టం చేశారు. వన్యప్రాణుల ప్రాణాలకు ముప్పు కలిగించే ఇటువంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అటవీ సంపదను, వన్యప్రాణులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, అక్రమ వేటకు సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు లేదా అటవీ శాఖ అధికారులకు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పోలీసుల బృందం ఈ దాడులు, అరెస్టుల కార్యక్రమంలో అశ్వరావుపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, దమ్మపేట ఎస్సై రాజేష్ కుమార్ మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అనుమతులు లేకుండానే టపాసుల నిల్వలు వచ్చాయా?

- **సుమారు 20 దుకాణాల అనుమతులు, భద్రతా ప్రమాణాల పరిశీలన.**
- **పన్నుల చెల్లింపులు, వినియోగదారులకు బిల్లుల మోత**
- **అధికారులపై వస్తున్న మామూళ్ల ఆరోపణలపై ఉన్నతస్థాయి విచారణ.**
- **జమ్మికుంటలో టపాసుల దందాకు తెర వెనుక మామూళ్ల పర్వం!**
- **నిబంధనలు గాలికి.. పన్నుల ఎగవేతకు ఆస్కారం.. అధికారుల పర్యవేక్షణ ఏదీ?**
- **సుమారు 20 టపాసుల దుకాణాల ఏర్పాటుకు సన్నాహాలు.. వ్యాపారుల సిండికేట్‌తో వినియోగదారులపై ధరల భారం!**

జమ్మికుంట, అక్టోబర్ 31 పీపుల్స్ డైరీ : దీపావళి పండుగ వచ్చిందంటే చాలు.. టపాసుల వ్యాపారులకు కాసుల వర్షం కురిసే సమయం ఆసన్నమవుతుంది. ఇదే అదనుగా కొందరు వ్యాపారులు నిబంధనలను పక్కనపెట్టి భారీ ఎత్తున వ్యాపారాలు సాగించేందుకు సిద్ధమవుతున్నారనే ఆరోపణలు జమ్మికుంట పట్టణంలో వినిపిస్తున్నాయి. టపాసుల విక్రయాల పేరుతో కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతున్నప్పటికీ ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నుల విషయంలో పారదర్శకత ఎంతవరకు ఉందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. జమ్మికుంట పట్టణంలో ఈ ఏడాది సుమారు 20 టపాసుల దుకాణాల ఏర్పాటుకు రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఇప్పటికే ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో దుకాణాల ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి. అయితే టపాసుల విక్రయాలకు అవసరమైన అనుమతులు, అగ్నిమాపక భద్రతా చర్యలు, ఇతర ప్రభుత్వ నిబంధనలు పూర్తిస్థాయిలో అమలవుతున్నాయా? లేదా? అన్నది అధికారుల పరిశీలనలో తేలాల్సి ఉంది.

మామూళ్ల ఆరోపణలు.. అధికారుల పాత్రపై అనుమానాలు!

టపాసుల దుకాణాలకు అనుమతుల ప్రక్రియలో సంబంధిత శాఖల అధికారుల పాత్రపై పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మున్సిపల్, వాణిజ్య పన్నులు, రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక శాఖల పరిధిలో నిబంధనల అమలు ఎలా జరుగుతోందనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. అనుమతుల కోసం వ్యాపారులు అధికారులను సంప్రదించే క్రమంలో మామూళ్లు చేతులు మారుతున్నాయనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణల్లో వాస్తవాలేమిటో ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి వెల్లడించాల్సిన అవసరం ఉంది.

బిల్లులు ఇవ్వకుండానే విక్రయాలా? పన్నుల లెక్కలేవీ?

టపాసుల విక్రయాల సమయంలో వినియోగదారులకు తప్పనిసరిగా బిల్లులు ఇస్తున్నారా? వ్యాపార లావాదేవీలకు సంబంధించిన పన్నులు సక్రమంగా చెల్లిస్తున్నారా? అనే అంశాలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కిలోల లెక్కన భారీ మొత్తంలో టపాసులు విక్రయిస్తున్నప్పటికీ ప్రతి విక్రయానికి రసీదులు ఇవ్వకపోతే ప్రభుత్వ ఆదాయానికి గండిపడే అవకాశం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో వాణిజ్య పన్నుల శాఖ అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని కోరుతున్నారు.

సిండికేట్‌గా మారి ధరల మోత?

మరోవైపు టపాసుల వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి ధరలను తమ ఇష్టానుసారంగా నిర్ణయిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్యాకెట్లపై ముద్రించిన ధరలకు, విక్రయ సమయంలో వసూలు చేస్తున్న ధరలకు మధ్య వ్యత్యాసం ఉంటోందని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. పండుగను దృష్టిలో పెట్టుకొని అధిక ధరలకు విక్రయాలు సాగిస్తే సామాన్య ప్రజల జేబులకు చిల్లులు పడే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



అనుమతులు లేకుండానే టపాసుల నిల్వలు వచ్చాయా?

జమ్మికుంట పట్టణంలోని కొన్ని హోల్‌సేల్ దుకాణాల్లో ఇప్పటికే టపాసుల విక్రయాలు ప్రారంభమైనట్లు సమాచారం. అనుమతులు పొందకముందే భారీ మొత్తంలో టపాసుల నిల్వలు పట్టణానికి చేరాయా? వాటిని ఎక్కడ నిల్వ చేస్తున్నారు? గోదాముల్లో అగ్నిమాపక భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నారా? అనే అంశాలపై అధికారులు దృష్టి సారించాల్సి ఉంది.

జిల్లా అధికారులు స్పందించాలి!

దీపావళి పండుగ సందర్భంగా ప్రమాదాలు జరగకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టడంతో పాటు, ప్రతి దుకాణానికి చట్టబద్ధమైన అనుమతులు ఉన్నాయో లేదో పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు. అనుమతులు లేకుండా టపాసుల విక్రయాలు, నిబంధనలకు విరుద్ధంగా నిల్వలు, పన్నుల ఎగవేత, అధిక ధరల వసూళ్లపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు.ముఖ్యంగా గతంలో జరిగిన విక్రయాలు, పన్నుల చెల్లింపులు, అనుమతుల జారీ ప్రక్రియపై కూడా విచారణ చేపడితేనే అసలు వ్యవహారం వెలుగులోకి వస్తుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. పండుగ పేరుతో వ్యాపారులు లాభాలు గడించడం ఒక ఎత్తయితే, ప్రజల భద్రతను పణంగా పెట్టి నిబంధనలను ఉల్లంఘిస్తే మాత్రం అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని స్థానికులు స్పష్టం చేస్తున్నారు.

బిజెపి ప్రభుత్వం కార్మికుల సమస్యలు పట్టించుకోవాలి



శంకరపట్నం అక్టోబర్ :31పీపుల్స్ డైరీ : మండలంలో ఏఐటియుసి ఆఫీస్ దగ్గర 106 ఆవిర్భావ దినోత్సవం చేసుకోని 107 వ ఆవిర్భావ దినోత్సవ శంకరపట్నం మండలంలో ఏఐటీయూసీ ఘనంగా జెండా ఎగరవేసి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పిట్టల సమ్మయ్య జెండా ఎగురవేసి ఆయన మాట్లాడుతూ భారతదేశంలో నే అత్యున్నత పురాతమైన మొదటి కేంద్ర కార్మిక సంఘం ఆలిండియా ట్రెండ్ యూనియన్ కాంగ్రెస్ ఇది 1920 అక్టోబర్ 31 నాటి బ్రిటిష్ ఇండియాలోని ముంబై నగరంలోని ఆవిర్భవించింది నాటి నుంచి నేటి వరకు కార్మికుల హక్కుల కోసం పోరాటాలు సాగించడం జరిగింది. కార్మికుల చట్టాల పైన కేంద్ర ప్రభుత్వం చేసినటువంటి 44 చట్టాలను నాలుగు కోడ్లుగా విభజించి కార్మికుల పొట్టను కొట్టినటువంటి బిజెపి ప్రభుత్వం కార్మికుల సమస్యలు పట్టించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు కార్మికుల సమస్యలు అమాలి కార్మికు నాకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అలాగే భవనిర్మాణ కార్మికులకు ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పచెప్పినటువంటి క్రైమ్స్ ను యధావిధిగా లేబర్ బోర్డు కు అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రేగుల కుమార్ జిల్లా నాయకులు కన్నం సదానందం బొజ్జ సదానందం ఎండి బాదుల్లా పిట్టల తిరుపతి ఆరెపల్లి తిరుపతి గోదారి లక్ష్మణ్ మహేందర్ రెడ్డి ఓబుల్ రెడ్డిపిట్టల వెంకటయ్య సాయి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు మరణించిన గీత కార్మికుడి ప్రభుత్వమే ఆదుకోవాలి

బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పిడిశెట్టి రాజు.



కోహెడ అక్టోబర్ 31 (పీపుల్స్ డైరీ) : కోహెడ మండల కేంద్రానికి చెందిన ప్రముఖ గీత కార్మికుడు మార్క రాజమౌళి గౌడ్ ప్రమాదవశాత్తు తాటి మట్టా నుండి పాము కాటేసి చికిత్స పొందుతూ చనిపోయారు. ఇట్టి విషయం తెలుసుకున్నా భారత రాష్ట్ర సమితి పార్టీ (బీ ఆర్ ఏస్)సీనియర్ నాయకులు,కంటస్టేడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు శనివారం రోజున వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గీత కార్మికు వృత్తి ని నమ్ముకున్న రోజు వారి దిన చర్యలో భాగంగా తాటిచెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు పాటు కాటుకు గురై హాస్పటల్ లో చికిత్స పొందుతూ చనిపోయారు. నిరుపేద గౌడ కుటుంబం కావున రాష్ట్ర ప్రభుత్వం రూపాయలు 20 ఇరవై లక్షల ఎక్స్ గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి, బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ లకు రాజు విజ్ఞప్తి చేశారు. మార్క రాజమౌళి నీతి నిజాయితీకి మారు పేరు అని వారి ఆకస్మిక మృతి గౌడ సంక్షేమ సంఘానికి తీరని లోటు అని వారు చేసిన సేవలు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మార్క రాజమౌళి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ రామన్న నాయక్‌పై హత్యాయత్నం చేసిన నిందితులను అరెస్టు చేయాలి

జిల్లా ఎస్పీని కలిసి వినతిపత్రం అందజేసిన టీయుడబ్ల్యూజె 143 నాయకులు



మహబూబాబాద్-అక్టోబర్ 31(పీపుల్స్ డైరీ) : గూడూరు మండలం ఏపూరు గ్రామానికి చెందిన గిరిజన వర్కింగ్ జర్నలిస్ట్, జనంసాక్షి జిల్లా స్టాఫ్ రిపోర్టర్, తెలంగాణ ఉద్యమకారుడు,టీయుడబ్ల్యూజె 143 గూడూరు మండల ప్రధాన కార్యదర్శి బానోతు రామన్న నాయక్‌పై జరిగిన హత్యాయత్నాన్ని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ టీయుడబ్ల్యూజె 143 మహబూబాబాద్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది.ఈ మేరకు శనివారం మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ,గిరిజనుల సమస్యలు, ప్రజా సమస్యలను నిరంతరం వెలుగులోకి తీసుకువస్తూ ప్రజల పక్షాన పోరాడుతున్న రామన్న నాయక్‌పై కొందరు కక్షగట్టి పక్కా ప్రణాళికతో హత్యాయత్నానికి పాల్పడినట్లు ఆరోపించారు.నంబర్ ప్లేట్ లేని కారులో సంచరిస్తూ ముందుగా రెక్కీ నిర్వహించిన ఐదుగురు గుర్తుతెలియని దుండగులు, రామన్న నాయక్ బైక్‌పై వెళ్తుండగా మామిడి తోట సమీపంలో కారుతో వెంబడించి అడ్డగించి, బీరు సీసాలు, ఇనుప రాళ్లు, కత్తులతో దాడికి పాల్పడినట్లు వివరించారు.ఈ ఘటనపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి దాడికి పాల్పడిన ఐదుగురు నిందితులను వెంటనే గుర్తించి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.ఈ దాడి వెనుక ఉన్న సూత్రధారులు, పాత్రధారులను సమగ్రంగా విచారించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, నిబంధనల ప్రకారం నిందితులపై రౌడీషీట్ నమోదు చేయాలని కోరారు. బాధిత జర్నలిస్ట్ బానోతు రామన్న నాయక్‌కు తగిన పోలీసు రక్షణ కల్పించి, ఆయనకు పూర్తి న్యాయం చేయాలని ఎస్పీని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో టీయుడబ్ల్యూజె 143 మహబూబాబాద్ జిల్లా కో-కన్వీనర్ గాడిపెల్లి శేఖర్, టీటీడబ్ల్యూజెఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు బానోతు చందు నాయక్, జిల్లా అధ్యక్షుడు లావుడియా మనోహర్ చౌహన్, జర్నలిస్టులు రామన్న నాయక్, సుధాకర్, రవి, భానోత్ చందు, ధరావత్ రాజా తదితరులు పాల్గొన్నారు.

పాలమూరు-రంగారెడ్డి, నెట్టెంపాడు, కల్వకుర్తి ప్రాజెక్టులు పూర్తి చేయాలి

బీజేపీ ఎంపీ డీకే అరుణ



తెలంగాణ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ ఎంపీ డీకే అరుణ తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్నా పాలమూరు జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల పనులు ఎక్కడివక్కడే నిలిచిపోయాయని ఆమె ఆరోపించారు. కొడంగల్‌లోని పున్నంచంద్ లాహోటి నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో పాటు నెట్టెంపాడు, కల్వకుర్తి, గట్టు లిఫ్ట్ ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని డీకే అరుణ డిమాండ్ చేశారు. ఆర్డీఎస్ సమస్యను పరిష్కరించి రైతులకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వ భూములను విక్రయించడమేంటని ఆమె మండిపడ్డారు. కొడంగల్‌లో రోడ్డు విస్తరణ పనుల కోసం ఇళ్లు కోల్పోతున్న బాధితులకు ముందుగా నష్టపరిహారం చెల్లించాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. పరిహారం ఇవ్వకుండా వారిని ఎలా ఖాళీ చేయిస్తారని ముఖ్యమంత్రిని ఆమె నేరుగా ప్రశ్నించారు. కొడంగల్ నియోజకవర్గంలో కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా రోడ్లు, డ్రైనేజీ పనులకు నిధులు మంజూరైన విషయాన్ని ఆమె గుర్తుచేశారు. ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారం, సాగునీటి ప్రాజెక్టుల పూర్తిపై తక్షణమే దృష్టి సారించాలని సూచించారు.

పీపుల్స్‌డైరీ
వరంగల్
ఆదివారం, 01 నవంబర్ 2026
సంపుటి : 18, సంచిక : 223

జాతీయ సమైక్యత స్ఫూర్తితో విద్యార్థులకు పరుగు పోటీలు

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహణ



హుజూరాబాద్ అక్టోబర్ 31, (పీపుల్స్ డైరీ) : జాతీయ సమైక్యతా భావాన్ని విద్యార్థుల్లో పెంపొందించడంతో పాటు, దేశ నాయకుల ఆశయాలను భావితరాలకు తెలియజేయాలనే లక్ష్యంతో గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం హుజూరాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలబాలికలకు పరుగు పోటీలు నిర్వహించారు. భారత తొలి ఉప ప్రధాని, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి, జాతీయ సమైక్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు : జాతీయ ఐక్యతను చాటిచెప్పే ఉద్దేశంతో నిర్వహించిన ఈ పోటీల్లో బాలురు, బాలికలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన సాకేత్, మనోజ్ కుమార్, సింధు, అమూల్యలకు ట్రస్ట్ నిర్వాహకులు, సామాజిక కార్యకర్త డాక్టర్ గంగిశెట్టి జగదీశ్వర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి చేతుల మీదుగా షీల్డులు అందజేశారు.

పటేల్ సేవలు చిరస్మరణీయం : ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, ఉపాధ్యాయ బృందం మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం 560కి పైగా సంస్థానాలను భారత యూనియన్‌లో విలీనం చేసి దేశ సమగ్రతకు, ఐక్యతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశానికి బలమని, అటువంటి జాతీయ సమైక్యతా స్ఫూర్తిని విద్యార్థులు తమ జీవితాల్లో అలవర్చుకోవాలని సూచించారు.

ట్రస్ట్ సేవలు అభినందనీయం : సమాజంలోని పేదలకు, విద్యార్థులకు గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ అందిస్తున్న సేవలు అమూల్యమైనవని ఉపాధ్యాయులు కొనియాడారు. జాతీయ నాయకుల జయంతి, వర్ధంతి సందర్భంగా వారి ఆశయాలను తెలియజేసేలా వివిధ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.అనంతరం పరుగు పోటీల్లో విజేతలుగా నిలిచిన సాకేత్, మనోజ్ కుమార్, సింధు, అమూల్యలను ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, ఉపాధ్యాయులు పవన్ కుమార్, వెంకటేష్, సంజీవ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ఎఫెక్ట్.. తాగునీటి కోసం రూ.120 కోట్లు

మంత్రి సీతక్క కీలక నిర్ణయం



ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా తెలంగాణ ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. ప్రత్యామ్నాయ తాగునీటి ఏర్పాట్ల కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేసింది. సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో సింగూరు ప్రత్యామ్నాయ తాగునీటి అవసరాల కోసం రూ.120 కోట్లు కేటాయించినట్లు మంత్రి సీతక్క వెల్లడించారు. ఇతర జిల్లాల్లో తక్షణ అవసరాల కోసం ఒక్కో జిల్లాకు రూ.కోటి చొప్పున నిధులు ఆమోదించినట్లు తెలిపారు.రాష్ట్రంలో తాగునీటి సరఫరా పరిస్థితి, ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై శనివారం ఉదయం మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లతో మంత్రి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. నీటి ఎద్దడి ఎదురయ్యే ప్రాంతాల్లో స్థానిక నీటి వనరులను వినియోగించుకోవాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట బోరుబావులను అద్దెకు తీసుకోవడంతో పాటు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు రవాణా ఏర్పాట్లు చేయాలని సూచించారు.చేతిపంపులు, సింగిల్ ఫేజ్, త్రీ ఫేజ్ నీటి సరఫరా పథకాలు, బావులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. మిషన్ భగీరథ సరఫరాకు అంతరాయం ఏర్పడే గ్రామాలు, భూగర్భ జలాలు అడుగంటిన ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. నీటి పొదుపు, ఎల్‌నినో ప్రభావంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రిజర్వాయర్లలో నీటి నిల్వలను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.ఇటీవల హైదరాబాద్, మేడ్చల్, ఖమ్మం, యాదాద్రి తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షపు నీటిని భూగర్భంలోకి ఇంకేలా చర్యలు చేపట్టాలని సీతక్క సూచించారు. తాగునీటి వనరుల వద్ద ఉన్న ఇంకుడు గుంతలు, మ్యాజిక్ పిట్లలోకి నీరు చేరేలా చూడాలని, నిర్మాణంలో ఉన్న పనులను రెండు రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

గొల్లపల్లిలో కేత్ బచావో అభియాన్ కార్యక్రమం



భీమదేవరపల్లి, అక్టోబర్ 31 (పీపుల్స్ డైరీ): వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావంతో భూగర్భ జలాలు తగ్గే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు సాగు విధానాల్లో మార్పులు చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. నీటి వనరులను కాపాడుకుంటూ భవిష్యత్తు సాగుకు భరోసా కల్పించాలంటే వరికి బదులుగా ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపునిచ్చారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గొల్లపల్లి గ్రామంలో శనివారం కేత్ బచావో అభియాన్ (సాగు భూమి సంరక్షణ) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈవో సంతోష్ మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావంతో యాసంగి సీజన్‌లో భూగర్భ జలాలు తగ్గే పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని, దీనివల్ల విద్యుత్ ఉత్పత్తి, సరఫరాపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని వివరించారు. రైతులు పరిస్థితులను ముందుగానే అంచనా వేసుకొని వరికి బదులుగా తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు.అలాగే ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోవడంతో పాటు పీఎం కిసాన్ ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందేందుకు ఈ ప్రక్రియలు ఎంతో కీలకమని వివరించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చంద్రమోహన్, ఉప సర్పంచ్ ఎల్లి రాజు, గట్లనర్సింగాపూర్ క్లస్టర్ ఏఈవో సంతోష్, రైతులు పాల్గొన్నారు.

హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

- **వార్డుల వారీగా వసతుల పరిశీలన.. రోగులతో నేరుగా మాట్లాడి వైద్య సేవలపై ఆరా**
- **ఆసుపత్రి సౌకర్యాలపై సూపరింటెండెంట్‌ను అడిగి తెలుసుకున్న అదనపు కలెక్టర్**
- **విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరిక**



హుజరాబాద్ అక్టోబర్ 31,(పీపుల్స్ డైరీ) : ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత అధికారులపై, సిబ్బందిపై ఉందని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే స్పష్టం చేశారు. శనివారం హుజరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆమె ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని అన్ని వార్డులను సందర్శించి అక్కడి పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి వార్డులో రోగులకు అందుతున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు.

రోగులతో నేరుగా మాట్లాడి వివరాల సేకరణ

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో అదనపు కలెక్టర్ నేరుగా మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయా? వైద్య సేవలు సక్రమంగా అందుతున్నాయా? అనే విషయాలపై రోగుల నుంచి వివరాలు సేకరించారు.

వార్డుల వారీగా సౌకర్యాల పరిశీలన

ఆసుపత్రిలోని ప్రతి వార్డును పరిశీలించిన ఆమె, అక్కడ ఉన్న సౌకర్యాలు, వైద్య సేవల నిర్వహణకు సంబంధించిన వివరాలను సూపరింటెండెంట్ డాక్టర్ రవీందర్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో వైద్యులు, సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్ రావు, అసిస్టెంట్ కలెక్టర్ హరిప్రసాద్, హుజరాబాద్ ఆర్డీవో జలకుమారి, డీసీహెచ్ఎస్ డాక్టర్ కృష్ణప్రసాద్, డాక్టర్ హఖీయోద్దీన్ ఖాన్, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రభుదాస్, తహసీల్దార్ జక్కని నరేందర్, మున్సిపల్ కమిషనర్ బి. కిషన్, కౌన్సిలర్ కోయల్కర్ భారతి తదితరులు పాల్గొన్నారు.

భారత ఐక్యతకు ప్రతీక సర్దార్ వల్లభాయ్ పటేల్

- **హుజురాబాద్ గ్రంథాలయంలో 151వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ**
- **దేశ సమగ్రత కోసం పటేల్ చేసిన సేవలు చిరస్మరణీయం**
- **ముఖ్య అతిథులుగా బీసీ జేఏసీ నేతలు చందుపట్ల జనార్ధన్, సందేల వెంకన్న**



హుజురాబాద్ అక్టోబర్ 31,(పీపుల్స్ డైరీ) : భారతదేశ సమగ్రత, ఐక్యత కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్, అధ్యక్షుడు సందేల వెంకన్న అన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించడంతో పాటు, స్వాతంత్ర్యం అనంతరం సంస్థానాల విలీనంతో భారతదేశాన్ని ఏకీకృతం చేసిన ఆయన సేవలు దేశ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని కొనియాడారు. హుజురాబాద్ పట్టణంలోని స్థానిక గ్రంథాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతి ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయ కృషీవలుడు తిరునగరి రమేష్, గ్రంథాలయ అధికారిణి విప్ప పద్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి చందుపట్ల జనార్ధన్, సందేల వెంకన్న ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చిన్న వయస్సులోనే స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని దేశభక్తిని చాటుకున్న సర్దార్ వల్లభాయ్ పటేల్, దేశ స్వాతంత్ర్యం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం అనంతరం ఉప ప్రధానిగా, హోంశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన ఆయన దేశ ఐక్యత కోసం విశేష కృషి చేశారని తెలిపారు.

560 సంస్థానాల విలీనంలో కీలక పాత్ర

స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో దేశవ్యాప్తంగా విడివిడిగా ఉన్న సంస్థానాలను భారత యూనియన్‌లో విలీనం చేయడంలో పటేల్ కీలక పాత్ర పోషించారని వివరించారు. హైదరాబాద్ సంస్థానంతో సహా వందలాది సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి జాతీయ సమగ్రతకు బలమైన పునాది వేశారని అన్నారు. ఆయన దృఢ సంకల్పం, పట్టుదల కారణంగానే దేశం ఏకీకృత రూపాన్ని సంతరించుకుందని పేర్కొన్నారు.

భారతరత్నతో పాటు జాతీయ ఐక్యతా దినోత్సవం

దేశానికి ఆయన చేసిన విశేష సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం 1991లో మరణానంతరం భారతరత్న పురస్కారాన్ని ప్రకటించిందని తెలిపారు. గుజరాత్ రాష్ట్రంలో ప్రపంచంలోనే ఎత్తైన ఐక్యతా విగ్రహాన్ని నిర్మించడం, ఆయన జన్మదినమైన అక్టోబర్ 31ను జాతీయ ఐక్యతా దినోత్సవంగా నిర్వహించడం ఆయన సేవలకు లభించిన గౌరవానికి నిదర్శనమని అభిప్రాయపడ్డారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితాన్ని, దేశభక్తిని, సేవా స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని వారు పిలుపునిచ్చారు. భావితరాల భారత పౌరుల్లో దేశభక్తి, జాతీయ సమైక్యత, సామాజిక బాధ్యత వంటి విలువలను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ ప్రధాన కార్యదర్శి ఇప్పకాయల సాగర్, ఉపాధ్యక్షుడు కొలిపాక క్రాంతి కుమార్, తాటిపాముల కనకయ్య, దొంత హరికిషన్, గంగిశెట్టి జగదీశ్వర్, గాజర్ల బుచ్చిరాజు, శ్రీపాద వెంకటేష్, జి. వెంకటయ్య, జె. అనిల్, కొలిపాక రంగయ్య, ఎం. జ్యోతి, బుర్రి శేఖర్, జె. సత్యనారాయణ, గాదె శ్రీనివాస్, చీకటి రమేష్, కె. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సైదాపూర్ లో ఘనంగా మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు

- **ఇందిరా గాంధీ చిత్రపటానికి నివాళు లర్పించిన ఏఎంసీ చైర్మన్ సుధాకర్ నాయకులు**



సైదాపూర్ అక్టోబరు 31 (పీపుల్స్ డైరీ) : సైదాపూర్ మండలం కేంద్రంలో పార్టీ అధ్యక్షులు చాట కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో దేశంలో మొదటి మహిళా ప్రధానమంత్రి అయినటువంటి ఇందిరా గాంధీ 42వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించి. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ సింగిల్ విండో అధ్యక్షులు రవీందర్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కిష్టయ్య గుండారం శ్రీనివాస్ మేకల రవీందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. భారతదేశమంటేనే ఇందిరా గాంధీ,ఇందిరా గాంధీ అంటేనే భారతదేశం అనే విధంగా గతంలోనే అనేక మంది మేధావులు కొనియాడిన గొప్ప నాయకురాలు అని గుర్తుచేశారు. దేశానికి మరపురాని సేవలందించిన ఆమెను కొనియాడారు. దేశంలో బ్యాంకుల జాతీయకరణ తో పాటు ప్రధానిగా అనేక విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చి, పేదలు, దళితులు, మైనారిటీల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించారని కొనియాడారు. ఆమె తీసుకువచ్చిన ఫలాలను నేడు దేశ ప్రజలు అనుభవిస్తున్నారని తెలిపారు. జవహర్‌లాల్ నెహ్రూ నుంచి నేటి రాహుల్ గాంధీ వరకు, వాళ్ల కుటుంబ నేపథ్యమంతా దేశాభివృద్ధి, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసమే పరితపించిందని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడమే ఏకైక లక్ష్యమని, ఇందిరాగాంధీ ఆశయాలను భవిష్యత్తు లోనూ కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అలాగే, దేశ రక్షణ, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ పిలుపు మేరకు ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సైదాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమం లో మునిపాల సునీత రవీందర్ మాజీ ఎంపీపీ వీరేశం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజకుమార్ సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సార బుద్ద రాజిరెడ్డి తాళ్లపల్లి చిన్న వెంకటేశం పెద్ది తిరుపతి ఎర్రల శ్రీనివాస్ కూతురు విధ్వాన్ రెడ్డి లంక దాసరి మల్లయ్య మండల కొమురయ్య గుండేటి లక్ష్మణ్ అందె వెంకటేశ్వరరావు మల్లయ్య వెల్దిరాజు పిట్టల రాకేష్ రాజు లక్ష్మారెడ్డి గొల్లపల్లి యాదగిరి గోపిరాజు సమ్మయ్య యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

గార్లలో ఘనంగా ఏఐటీయూసీ 107వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మహబూబాబాద్-అక్టోబర్ 31(పీపుల్స్ డైరీ) : కార్మిక హక్కులపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న దాడులను తిప్పికొట్టాలని అల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటీయూసీ గార్ల మండల కార్యదర్శి మెదరమెట్ల గిరిప్రసాద్ పిలుపునిచ్చారు.ఏఐటీయూసీ 107వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏఐటీయూసీ గార్ల మండల సమితి ఆధ్వర్యంలో స్థానిక గిరి ప్రసాద్ భవనంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ముందుగా గార్ల మండల అధ్యక్షులు ధూపాటి జనార్ధన్ జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ గార్ల మండల కార్యదర్శి మెదరమెట్ల గిరిప్రసాద్ మాట్లాడుతూ, 1920 అక్టోబర్ 31న కార్మికుల హక్కులు, గౌరవప్రదమైన జీవనం, సామాజిక న్యాయం అనే లక్ష్యాలతో ఆవిర్భవించిన ఏఐటీయూసీ నేడు 107వ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటోందన్నారు. ఈ సందర్భంగా దేశ కార్మికవర్గానికి ఏఐటీయూసీ విప్లవాభివందనాలు తెలియజేస్తోందన్నారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు కార్మికులు దశాబ్దాల పోరాటాలతో సాధించుకున్న హక్కులకు ముప్పుగా మారుతున్నాయని ఏఐటీయూసీ అందోళన వ్యక్తం చేస్తోందన్నారు.సమ్మె హక్కు, సంఘటితమయ్యే హక్కు, ఉద్యోగ భద్రత, సామూహిక బేరసారాల హక్కులపై పరిమితులు విధించే ప్రమాదం ఉందని కార్మిక సంఘాలు హెచ్చరిస్తున్నాయన్నారు.ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానాల విస్తరణ, శాశ్వత ఉద్యోగాల భర్తీలో నిర్లక్ష్యం, కనీస వేతనాల సమస్యలు, అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర సామాజిక భద్రత అందకపోవడం కార్మికవర్గాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయన్నారు.కార్మికుల సంక్షేమం పేరుతో యాజమాన్యాలకు అనుకూలంగా విధానాలు రూపొందించకుండా, కార్మికుల హక్కులు మరియు జీవన భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తోందన్నారు.106 ఏళ్ల పోరాట చరిత్ర కలిగిన ఏఐటీయూసీ కార్మికుల సంఘటిత శక్తితో అనేక హక్కులు, సంక్షేమ సదుపాయాల సాధనలో కీలక పాత్ర పోషించిందన్నారు.కేంద్ర కార్మిక సంఘాల ఐక్య వేదికతో కలిసి దేశవ్యాప్త నిరసనలు, సమ్మెలు, ధర్నాలు, ర్యాలీలు నిర్వహిస్తూ కార్మికుల గొంతుకను ప్రభుత్వానికి వినిపిస్తోందన్నారు.ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం కేవలం వేడుక కాదని, కార్మికుల హక్కుల కోసం సాగిన చారిత్రక పోరాటాలను గుర్తుచేసుకుని, నేటి సవాళ్లను ఎదుర్కొనేందుకు కార్మికులంతా ఐక్యంగా సంఘటితం కావాల్సిన సందర్భమన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఆటో రంగం నాయకులు భూక్య పూల్ సింగ్, బాదం రాజేష్, రాంబాబు, బిల్డింగ్ రంగం నాయకులు తోకల పుల్లయ్య, చిటాకుల రాములు, పెయింటింగ్ రంగం నాయకులు బానిపంగు శ్రీనివాస్ వ్యవసాయ కార్మిక సంఘం మండల గౌరవ అధ్యక్షులు జంపాల వెంకన్న, తెలంగాణ గిరిజన సమైక్య జిల్లా నాయకులు భూక్యా హరినాయక్, రైతు నాయకులు కట్టెబోయిన పిచ్చయ్య, బిల్డింగ్ రంగం కార్మికులు రవి ,అచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

పీపుల్స్‌డైరీ
కరీంనగర్
ఆదివారం, 1 నవంబర్ 2026
సంపుటి : 18, సంచిక : 220



పోలీస్ అమరవీరుల సేవలు చిరస్మరణీయం

మెగా రక్తదాన శిబిరం - 165 యూనిట్ల రక్తం సేకరణ

మహబూబాబాద్, అక్టోబర్ 31 (పీపుల్స్ డైరీ) : పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాల్లో భాగంగా మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని ఏబీ ఫంక్షన్ హాల్‌లో శనివారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డా. శబరీష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ రక్తదాన శిబిరంలో పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు యువత, ప్రజాప్రతినిధులు, ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఈ శిబిరం ద్వారా మొత్తం 165 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. శబరీష్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రజల భద్రత, సమాజ శాంతి కోసం ప్రాణాలను త్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలు చిరస్మరణీయమని అన్నారు. వారి త్యాగాలను మరువకుండా ప్రతి సంవత్సరం పోలీస్ అమరవీరుల సంస్మరణలో భాగంగా రక్తదాన శిబిరాలు, ఇతర సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రక్తదానం అనేది మరొకరి ప్రాణాలను కాపాడే గొప్ప మానవతా సేవ అని, ప్రమాదాలు, అత్యవసర వైద్య పరిస్థితులు, శస్త్రచికిత్సల సమయంలో రక్తం అవసరమైన వారికి సకాలంలో రక్తం అందించడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడవచ్చని పేర్కొన్నారు. ఆరోగ్య అర్హతలు కలిగిన ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ మెగా రక్తదాన శిబిర నిర్వహణ, రక్త సేకరణ బాధ్యతలను చేపట్టిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులను ఎస్పీ అభినందించారు. కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేసిన పోలీస్ అధికారులు, సిబ్బంది, యువత, ప్రజాప్రతినిధులు, ఇతర రక్తదాతలందరికీ పోలీస్ శాఖ తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

పట్టభద్రుల ఓటర్ నమోదు ప్రక్రియ ప్రారంభం



నల్లబెల్లి, అక్టోబర్ 31(పీపుల్స్ డైరీ) : నల్లబెల్లి మండల ఎమ్మెల్సీ కన్వీనర్ బత్తిని కుమారస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ నమోదు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన పట్టభద్రులందరూ తమ యొక్క ఓటు హక్కు కోసం నమోదు చేసుకొని ఓటు హక్కు వినియోగించుకొని, పట్టభద్రులందరూ తమ సమస్యల మీద పోరాటం చేసి సమస్యలను పరిష్కరించుకోవడానికి ఇది మంచి అవకాశం కావున అందరూ ఈ ఓటరు నమోదు కేంద్రాన్ని వినియోగించుకోవాలని తెలియచేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల తరువాత ప్రభుత్వాన్ని ప్రశ్నించడం కోసం బీజేపీ పార్టీ బలపరిచిన అభ్యర్థికి అవకాశం ఇవ్వాలి అని తెలియచేశారు. ఓటు నమోదు చేసుకోని పట్టభద్రులందరూ వెంటనే భారతీయ జనతా పార్టీ ఓటు నమోదు కేంద్రంలో మీ ఓటును నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తడుక వినయ్, మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నాగరాజు , మండల ఉపాధ్యక్షులు గుర్రపు నరేష్ ,కోశాధికారి మురికి మనోహర్ , మన్ కీ బాత్ కన్వీనర్ ధర్మారం క్రాంతికుమార్ ,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు వల్లే పర్వాతలు ,ఎస్టి మోర్చా మండల అధ్యక్షులు బానోతు వీరన్న , ఎస్టి మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు అజ్మీరా సుమన్ ,మండల నాయకులు కక్కెర్ల సమ్మయ్య , సురేష్ , కొండ్లె రమేష్ , కడియాల విజయ్, ఈర్ల రవి, భూమా నరేష్, బొల్ల రాజశేఖర్, కొనుకటి సుధాకర్ ,మధుకర్ ,ప్రకాష్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

దశదినకర్మకు హాజరైన బీఆర్ఎస్ నాయకులు



మంగపేట, అక్టోబర్ 31 (పీపుల్స్ డైరీ) : ములుగు జిల్లా, మంగపేట మండలం, కమలాపురం గ్రామానికి చెందిన కీర్తిశేషులు అన్నపురెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఇటీవల మృతి చెందగా, శనివారం వారి స్వగృహంలో నిర్వహించిన దశదినకర్మ కార్యక్రమానికి ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులు తాటి కృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి, వారి మృతికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం మృతుడి అన్న అన్నపురెడ్డి రాణా ప్రతాపరెడ్డితో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి మనోధైర్యం కల్పించారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు వెంటనే స్పందించి, వారి ఆదేశాల మేరకు తాటి కృష్ణ నేతృత్వంలో బీఆర్ఎస్ నాయకుల బృందం కమలాపురం గ్రామానికి చేరుకుని బాధిత కుటుంబానికి అండగా నిలిచింది. పార్టీ ఎల్లప్పుడూ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. దివంగత శ్రీనివాస్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు తాటి కృష్ణ, పుల్సాం పురుషోత్తం, చిట్టిమల్ల సమ్మయ్య, కర్ర రవీందర్, గ్రామ కమిటీ అధ్యక్షులు తుక్కాని శ్రీనివాస్, పబ్బోజు సత్యనారాయణ, యలవర్తి శ్రీనివాస్, అంతటి విజయనాగరాజు, జంపాల కర్ణాకర్, పగడాల వెంకట్ రెడ్డి, గంగుల శ్రీను, బత్తుల వెంకన్న, దోమల నరసయ్య, భతుల నాగరాజు తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించారు.

సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శ్రీకారం



మంగపేట అక్టోబర్ 31 (పీపుల్స్ డైరీ) : మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఆదేశానుసా రం, జిల్లా పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచన మేరకు మండలంలోని బుచ్చంపేట గ్రామంలో ఎస్సీ ఎస్డీఎఫ్ నిధుల ద్వారా మంజూరైన రూ.35 లక్షల వ్యయంతో 7 సీసీ రోడ్ల నిర్మాణ పనులను శనివారం ప్రారంభించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పంచాయతీరాజ్ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య రోడ్ల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా గుమ్మడి సోమయ్య మాట్లాడుతూ, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ప్రత్యేక చొరవతో మంగపేట మండలం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని కొనియాడారు. కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అయ్యోరి యానయ్య, మండల పార్టీ మాజీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పెద్ది నరసింహారావు,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బసారీకారి హరికృష్ణ, ఏటూరు నాగారం ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ పగిడిపెల్లి వెంకటేశ్వర్లు,జిల్లా నాయకులు వెంకటరెడ్డి,మండల నాయకులు చిన్నపెల్లి రాంబాబు,గడ్డం శ్రీహరి,గడ్డం పరమేష్, పన్నాల కొండల్ రెడ్డి,రాచకొండ సోమయ్య,ధర్మారపు యాకయ్య,నక్క యాకయ్య పాల్గొన్నారు.

కరువుపై శాస్త్రీయంగా అంచనా వేయని ప్రభుత్వం

వరంగల్ జిల్లాను అత్యంత కరువు జిల్లాగా ప్రకటించాలి - నవంబర్ 4న కలెక్టరేట్ వద్ద ధర్నా

మట్టెవాడ, అక్టోబర్ 31 (పీపుల్స్ డైరీ) : ప్రభుత్వం కరువు పై శాస్త్రీయంగా అంచనా వేయకుండా అశాస్త్రీయంగా కరువు మండలాలను ప్రకటించి పెరుగుతున్న కరవు తీవ్రతతో అల్లాడుతున్న జిల్లా ప్రజలకు తీరని అన్యాయం చేస్తున్నారని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. శనివారం ఎంసిపిఐ(యు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ ఓంకార్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో 365 కరువు మండలాలను ప్రకటించి 111 మాత్రమే అత్యంత కరువు మండలాలుగా ప్రకటించడం దారుణం అన్నారు. వరంగల్ జిల్లాలో 13 మండలాల్లో కరువు తీవ్రత పెరుగుతున్నట్లు అధికారుల గణాంకాలే తెలియజేస్తున్నప్పటికీ కేవలం 8 మండలాలను మాత్రమే స్వల్ప తీవ్రత కరువు మండలాలుగా ప్రకటించ డం



ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. జిల్లాలో సుమారు మూడు లక్షల ఎకరాల్లో రైతులు పంటలు వేసిన ప్పటికీ పంటలు ఎండిపోయి దిగుబడి తగ్గి పెట్టుబడి సైతం రాని స్థితి నెలకొన్నదని మరోవైపు వ్యవసాయ కూలీలకు కార్మికులకు పని లేక ఇబ్బందులు పడుతున్న స్థితిలో నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయ ని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో వరంగల్ జిల్లాను అత్యంత కరువు ప్రాంతంగా ప్రకటించి తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టాలని రమేష్ డిమాండ్ చేశారు. ఈ క్రమంలో నవంబర్ 4న కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికై నా కరువును శాస్త్రీయంగా అంచనా వేసి ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులను కూలీలను ఆదుకునే విధంగా బడ్జెట్ కేటాయించాలని రమేష్ డిమాండ్ చేశారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు గోనె కుమారస్వామి, కన్నం వెంకన్న, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాలోతు సాగర్, నర్ర ప్రతాప్, కుసుంబ బాబురావు, భాషపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఐక్యతా సందేశంతో వరంగల్‌లో 5కె, 10కె వాక్ అండ్ రన్

జాతీయ సమైక్యత, సామాజిక సామరస్యం, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించడమే లక్ష్యం - సిపి ఎన్.శ్వేత

మట్టెవాడ, అక్టోబర్ 31 (పీపుల్స్ డైరీ): సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని నిర్వహిస్తున్న జాతీయ ఐక్యతా దినోత్సవం, విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్‌లో భాగంగా శనివారం ఉదయం వరంగల్ నగరంలో నిర్వహించిన 5కె, 10కె వాక్ అండ్ రన్ కార్యక్రమాన్ని సిటీ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి.వెంకన్నతో కలిసి సీపీ కార్యాలయ ఆవరణలో జెండా ఊపి ప్రారంభించారు. సీపీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ మట్టెవాడ పోలీస్ స్టేషన్ వరకు కొనసాగి, అక్కడి నుంచి తిరిగి సీపీ కార్యాలయ ఆవరణకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు వివిధ వర్గాలకు చెందిన యువత పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.



టాంగ్ టా పోటీల్లో శ్రీ చైతన్య విద్యార్థిని ఉత్తమ ప్రతిభ

విద్యార్థినిని అభినందించిన పాఠశాల ప్రిన్సిపాల్ సీమ

హనుమకొండ, అక్టోబర్ 31 (పీపుల్స్ డైరీ) : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో నిర్వహించిన టాంగ్ టా పోటీల్లో శ్రీ చైతన్య పాఠశాల హనుమకొండ-4లో 9వ తరగతి చదువుతున్న ఆధ్రికా రాజ్ రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. అండర్ 14 విభాగంలో హైదరాబాదులోని షేక్ పేటలో అక్టోబర్ 21, 22 తేదీలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలో ఆధ్రికా రాజ్ సిల్వర్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపల్ సీమ ఆధ్రికా రాజును పాఠశాలలో సన్మానించి, అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ సీమ మాట్లాడుతూ..భవిష్యత్తులో మరిన్ని మెడల్స్ సాధించి , జాతీయస్థాయిలో ప్రతిభ కనబరచాలని అన్నారు. కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య ,డిజిఎం చేతన్, ఏజీఎం మనోహర్, కోఆర్డినేటర్ శివ కోటేశ్వరరావు, పాఠశాల ప్రిన్సిపాల్ సీమ, ఇన్చార్జి నాగార్జున, ప్రైమరీ ఇన్చార్జి అనిత, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు



రోడ్డు విస్తరణ పనులకు ఆటంకాలు ఉండొద్దు

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి.వెంకన్న



మట్టెవాడ, అక్టోబర్ 31 (పీపుల్స్ డైరీ) : వరంగల్ నగరంలో రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి.వెంకన్న అధికారులను ఆదేశించారు. శనివారం కమిషనర్ టి.వెంకన్న, సిటీ ప్లానర్ రవీందర్ రెడ్డితో కలిసి వెంకట్రామ జంక్షన్ నుంచి చింతల్ ఫ్లైఓవర్ జంక్షన్ వరకు రోడ్డు విస్తరణకు సంబంధించిన ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రోడ్డు విస్తరణకు ఆటంకంగా ఉన్న తాత్కాలిక అనధికార ఆక్రమణలను గుర్తిం చి, వాటిని తొలగించేందు కు తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచిం చారు. రహదారి విస్తరణ పనులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా సమన్వ యంతో ముందుకు సాగాలని ఆదేశించారు. సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఏసీపీ ఖలీలుద్దీన్, ఈఈ సంజయ్ కుమార్, డిఈ సురేష్ బాబు, టీపీఓ అభినాష్ తదితరులు పాల్గొన్నారు.

భర్త జ్ఞాపకార్థం వృద్ధాశ్రమంలో అన్నదానం



మంగపేట, అక్టోబర్ 31 (పీపుల్స్ డైరీ) : మంగపేట వేల్పుల కొమురయ్య జ్ఞాపకార్థం వారి సతీమణి వేల్పుల సుశీల గారు మానవతా దృక్పథంతో మంగపేటలోని కస్తూరిబాయి వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలోని వృద్ధులకు భోజనం అందించి తన భర్త జ్ఞాపకాలను స్మరించుకున్నారు. భర్త జ్ఞాపకార్థం వృద్ధులకు అన్నదానం చేయడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం కంటే గొప్ప సేవ మరొకటి లేదని ఈ కార్యక్రమం చాటిచెప్పింది.

కాంగ్రెస్ చలో ఢిల్లీపై తీవ్ర విమర్శలు

బిజెపి పార్టీ జిల్లా ప్రచార కార్యదర్శి బాల్నే జగన్

నర్సంపేట, అక్టోబర్ 31 (పీపుల్స్ డైరీ) : కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ నవంబర్ 1న ఇచ్చిన "చలో ఢిల్లీ" పిలుపు కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం దేశాన్ని అస్థిరపరిచే కుట్ర అని బిజెపి జిల్లా ప్రచార కార్యదర్శి బాల్నే జగన్ తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు చోరీ జరిగింది అని ఆరోపిస్తున్న ప్రతిపక్షాలు, నిజంగా ఓటు నష్టపోయిన వారిని కాకుండా, ఓటు హక్కు సురక్షితంగా ఉన్నవారిని ఢిల్లీ ర్యాలీలకు తరలించడం వెనుక ఉన్న అంతరార్థం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ పాలనలో దేశం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. ఉగ్రవాద దాడులు, బాంబు పేలుళ్లకు కాలం చెల్లిందని, మన సైన్యానికి కావలసిన ఆయుధాలు పరికరాలను 'ఆత్మనిర్భర్ భారత్' ద్వారా మన దేశంలోనే తయారు చేసుకునే స్థాయికి చేరుకున్నామని తెలిపారు. విదేశీ కంపెనీలపై ఆధారపడటం తగ్గి, భారతీయ పరిశ్రమలు వ్యాపారవేత్తలు ప్రపంచ వేదికపై రాణిస్తుంటే ప్రతిపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నాయని మండిపడ్డారు.




వాతావరణం దెబ్బకు రైతులు విలవిల

ఎండలకు ఒకచోట, వర్షాలకు మరోచోట పంట నష్టం

కేసముద్రం, అక్టోబర్ 31 (పీపుల్స్ డైరీ) : వాతావరణ పరిస్థితులు రైతులను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. ఒకవైపు ఎండలు కొట్టి కొంతమంది రైతులకు నష్టం జరగగా, మరోవైపు కురుస్తున్న అకాల వర్షం చేతికి వచ్చిన పంటను నష్టపరుస్తోంది. గత కొన్ని రోజులుగా ఎండలు తీవ్రంగా కొట్టడంతో వరి, పత్తి, మిర్చి పంటలు ఎండిపోయి దిగుబడి తగ్గిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటలకు నీరు పెట్టినా వేడి తీవ్రతకు పంటలు చివురు రాలడం, గింజలు సరిగ్గా రాకపోవడంతో పెట్టిన పెట్టుబడి కూడా రాక పరిస్థితి నెలకొంది. ఇదిలా ఉంటే తాజాగా కురుస్తున్న వర్షాలతో చేతికి వచ్చిన పంట నీట మునిగింది. కోతకు సిద్ధంగా ఉన్న వరి పంట వర్షానికి నేలకొరగడం, ధాన్యం రాలిపోవడం, తడిసి మొలకెత్తడం వంటి సమస్యలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కళ్లాల్లో ఆరబెట్టిన ధాన్యం కూడా వర్షానికి తడిసి రంగు మారి, నాణ్యత కోల్పోతోంది. ప్రభుత్వం వెంటనే స్పందించి ఎండలకు, వర్షాలకు నష్టపోయిన పంటలను గుర్తించి పరిహారం అందించాలని, కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.





పీపుల్స్‌డైరీ
కరీంనగర్
ఆదివారం, 1 నవంబర్ 2026
సంపుటి : 18, సంచిక : 220



సీపీ కార్యాలయంలో జాతీయ ఐక్యతా దినోత్సవం

ఖమ్మం, అక్టోబర్ 31 (పీపుల్స్ డైరీ) : సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని అక్టోబర్ 31న ఖమ్మం పోలీస్ కమిషనర్ కార్యాలయం, పోలీస్ హెడ్ క్వాటర్స్ లో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆధ్వర్యంలో జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ సమైక్యత, సమగ్రత, భద్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు రామానుజం, కుమారస్వామి, ఏసీపీలు సాంబరాజు నర్సింహారావు, ఏవో కళావతి, ఆర్ఐ కామరాజు, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు హేమనాథ్, మినిస్ట్రీయల్ స్టాఫ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

భారత్‌ను ఏకతాటి పైకి తెచ్చిన నేత సర్దార్ వల్లభాయి పటేల్



ఏన్కూరు, అక్టోబర్ 31 (పీపుల్స్ డైరీ) : భారత్ లో వున్న 530 సంస్థానాలను విలీనం చేసిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయి పటేల్ అని బీజేపీ రాష్ట్ర నాయకులు కొవ్వూరు నాగేశ్వరరావు కొనియాడారు. వల్లభాయి పటేల్ జయంతి సందర్భంగా ఏనుకూర్ మండలం కేంద్రం లో కొవ్వూరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వల్లభాయి పటేల్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం పాలన నుండి తెలంగాణ ను విముక్తి చేసిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయి పటేల్ లేకుంటే ఈరోజు తెలంగాణ పాకిస్తాన్ పాలనలో ఉండేదని ఆయన తెలిపారు. దేశం కోసం వల్లభాయి పటేల్ లాంటి నాయకులు పోరాడడం మూలంగానే భారత్ లో ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందని ఆయన అన్నారు..ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు మోర్బోయిన కృష్ణ ,గిరిజన మోర్చా సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ గూగులోత్ శశికిరణ్ ,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు పెదముక్కుల నర్సింహారావు ,మండల నాయకులు పోతనబోయిన నరేంద్ర ,వజినేపల్లి దరగయ్య ,కృష్ణ ,గూగులోత్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉక్కుమనిషి జయంతి వేడుకలు



నల్లబెల్లి, అక్టోబర్ 31(పీపుల్స్ డైరీ) : నల్లబెల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో నవభారత నిర్మాణ రూపకర్త, ఉక్కుమనిషి, భారతరత్న శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాపరెడ్డి.. పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా రాణా ప్రతాపరెడ్డి మాట్లాడుతూ..గిరిజన ప్రజలంతా ఐక్యతా భావంతో మెలగాలని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నాగరాజు, ఉపాధ్యక్షులు బత్తిని కుమారస్వామి, గుర్రపు నరేష్, కోశాధికారి మురికి మనోహర్, మన్ కీ బాత్ కన్వీనర్ ధర్మారం క్రాంతికుమార్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు వల్లే పర్వాతలు, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు బానోతు వీరన్న, ఎస్టీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు అజ్మీరా సుమన్, మండల నాయకులు కక్కెర్ల సమ్మయ్య, సురేష్, కొండ్లె రమేష్, కడియాల విజయ్, ఈర్ల రవి, భూమా నరేష్, బొల్ల రాజశేఖర్, కొనుకటి సుధాకర్, మధుకర్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

దేశ ఐక్యత పటేల్ కృషి చిరస్మరణీయం..

వెంకటాపూర్, అక్టోబర్ 31 (పీపుల్స్ డైరీ) : సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో మండల స్పెషల్ ఆఫీసర్ కొమురయ్య, తహసిల్దార్ గిరిబాబు, ఇంచార్జ్ ఎంపీడీవో షాజియా లతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం మండల అధికారులు, సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులతో సిబ్బందితో కలిసి జాతి ఐక్యత, రాష్ట్రీయ ఏక్తా దినోత్సవ ప్రతిజ్ఞ చేశారు. ఈసందర్భంగా స్పెషల్ ఆఫీసర్ కొమురయ్య మాట్లాడుతూ దేశ ఐక్యత, సమగ్రత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమన్నారు. స్వాతంత్ర్యం అనంతరం దేశంలోని సంస్థానాలను విలీనం చేసి అఖండ భారత నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన ఆయన దూరదృష్టి, నాయకత్వ లక్షణాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమన్నారు. పటేల్ ఆలోచనలు, ఆశయాలు, స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తాయని, ముఖ్యంగా యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని దేశ ఐక్యత, సమగ్రత పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు.ప్రతి ఒక్కరూ భారతీయులమనే భావనతో ఐకమత్యంగా ఉండాలని, జాతీయ ఐక్యతను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. కార్యక్రమంలో తహసిల్దార్ గిరిబాబు, ఇన్చార్జ్ ఎంపీడీవో షాజియా, సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.



చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ప్రత్యేకాధికారి కొమురయ్య, తహసిల్దార్

ఉక్కు మనిషి పటేల్ జయంతి వేడుకలు



నర్సంపేట, అక్టోబర్ 31 (పీపుల్స్ డైరీ) : దేశ సమైక్యతకు ప్రతీక, ఉక్కు మనిషి, భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని నర్సంపేట పట్టణంలోని వరంగల్ రోడ్ లోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వద్ద ఘనంగా నివాళులర్పించారు. బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సర్దార్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డా. రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ...పటేల్ స్ఫూర్తితోనే ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం ఏకతా మార్గంలో ముందుకు సాగుతోంది అని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కో-కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, నర్సంపేట పట్టణ, రూరల్ అధ్యక్షులు గూడూరు సందీప్, తనుగులు అంబేద్కర్, నియోజకవర్గ నాయకులు జూలూరు మనీష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ జుర్రు రాజు, మాజీ ఎంపీటీసీ రాజు, ఎస్టి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జిరుపుల వీరన్న, బీజేవైఎం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి సూత్రపు సరిత, ఉపాధ్యక్షులు కాసుల నాగేంద్రబాబు, ముత్యాల శ్రీనివాస్, బ్రహ్మచారి,కొంకిసా విగ్నేష్, కోమండ్ల సప్తగిరి రెడ్డి, అన్వేష్ సామల ప్రవీణ్ కుమార్,నియోజకవర్గ యువ మోర్చా కన్వీనర్ ఆముదాల రమేష్ బీజేవైఎం పట్టణ మండల అధ్యక్షులు గోస్కుల సందీప్, బానోత్ సాగర్, అజీమ్,అనిల్,అరవింద్ రాకేష్, తప్పెట్ల సతీష్, నిఖిల్, కొండ్రా తరుణ్ సాయి, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమా ..?

బోనకల్ ఎస్సీ బాలికల గురుకులంలో స్లాబ్ పెచ్చులు ఊడి ఇద్దరు విద్యార్థినులకు గాయాలు

ఖమ్మం, అక్టోబర్ 31 (పీపుల్స్ డైరీ) : ఖమ్మం జిల్లా బోనకల్ మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలలో గది పైకప్పు స్లాబ్ పెచ్చులు ఊడి పడటంతో ఇద్దరు విద్యార్థినులు గాయపడిన ఘటనపై బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (బి ఎస్ఎఫ్ఐ) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ఘటనలో చేపలమడుగు పూజిత తలకు గాయం కాగా, అద్దంకి కీర్తన కాలికి తీవ్ర గాయమై నాలుగు కుట్లు పడ్డాయి. విషయం తెలుసుకున్న బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఖమ్మం జిల్లా అధ్యక్షులు దాసరి రాజశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుముల అజయ్ గురుకుల పాఠశాలను సందర్శించి గాయపడిన విద్యార్థినులను పరామర్శించా రు. అనంతరం గురుకుల పాఠశాలలోని తరగతి గదులు, విద్యార్థినులు నివసించే గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. పలు గదులు విద్యార్థులు నివసించడా నికి, తరగతులు వినడానికి ఏమాత్రం అనువుగా లేవని, భవనాల పరిస్థితి విద్యార్థుల భద్రతకు ప్రమాదకరంగా ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. మరో ప్రమాదం జరగకముందే విద్యార్థినుల ను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి.! విద్యార్థుల ప్రాణాలకు ముప్పు ఉన్న ఇటువంటి భవనాల్లో వారిని కొనసాగించడం సరైనది కాదని, సంబంధిత అధికారు లు తక్షణమే స్పందించి



విద్యార్థినులను సురక్షితమైన ప్రత్యామ్నాయ భవనాలకు తరలించాలని బిఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. గాయపడిన పూజిత, కీర్తనలకు పూర్తి స్థాయి మెరుగైన వైద్య చికిత్స లు అందించే బాధ్యతను స్థానిక ప్రిన్సిపాల్ తీసుకోవాలని, వారి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కోరారు.

2016లో నిర్మించిన భవనాలు పదేళ్లలోనే శిథిలావస్థకు చేరడంపై విచారణ జరపాలి.!

2016లో నిర్మించిన ఈ గురుకుల భవనాలు ఇంత తక్కువ సమయంలోనే శిథిలావస్థకు చేరడం పట్ల బిఎస్ఎఫ్ఐ నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. భవన నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించారా లేదా అనే అంశంపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. నాసిరకంగా భవన నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్‌తో పాటు, నిర్మాణ పనులను పర్యవేక్షించి, తనిఖీలు నిర్వహించి, భవనం పూర్తయిన అనంతరం బిల్లుల ఆమోదానికి సంబంధించి అనుమతులు ఇచ్చిన సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ), డిప్యూటీ ఇంజనీర్ (డిఈ) అధికారుల పాత్రపై కూడా విచారణ జరపాలని కోరారు. నిర్మాణ నాణ్యత, అధికారుల పర్యవేక్షణ, బిల్లుల ఆమోద ప్రక్రియపై సమగ్ర విచారణ నిర్వహించి బాధ్యులుగా తేలిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఖమ్మం జిల్లా కేంద్రంగా నిర్మాణాలు జరుగుతున్న టువంటి వివిధ సంక్షేమ హాస్టలను పూర్తిస్థాయిలో పర్యటించి వాటి నాణ్యత పరిమాణాలను పర్యవేక్షించా లని సంబంధిత అధికారులను కోరారు. లేనియెడల మళ్లీ పది సంవత్సరాల తర్వాత ఆ భవనాలు కూడా ఇలాంటి దుస్థితి పడుతుందని చేతులు కాలినాక ఆకులు పట్టుకుంటే ప్రయోజనం లేదని వారు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తపరిచారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాల్సిన గురుకులాలు వారి ప్రాణాలకు ప్రమాదంగా మారకూడదని, విద్యార్థుల భద్రత విషయంలో ప్రభుత్వం, సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహించకూడదని బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఖమ్మం జిల్లా అధ్యక్షులు దాసరి రాజశేఖర్ స్పష్టం చేశారు. విద్యార్థుల భద్రతే మా ప్రథమ ప్రాధాన్యత.. మరో ప్రమాదం జరగక ముందే ప్రభుత్వం, సంబంధిత అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని బిఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోంది.

దేశ నిర్మాణానికి విశేష కృషి చేసిన
ఉక్కుమనిషి సర్దార్ పటేల్
వేముల మహేందర్ గౌడ్



చిట్యాల, అక్టోబర్ 31 (పీపుల్స్ డైరీ) : స్వాతంత్ర్య సమరయోధుడు భారతదేశ ఉప తొలి ప్రధాని భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ ఆ మహనీయునికి ఘనంగా నివాళులర్పించారు. శనివారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని ఆయన మాట్లాడారు. స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించి దేశంలోని వందలాది సంస్థానాలను ఏకతాటిపైకి తీసుకొచ్చి అఖండ భారతదేశ నిర్మాణానికి విశేష కృషి చేసిన ఉక్కుమనిషి సర్దార్ పటేల్ అని మహేందర్ గౌడ్ కొనియాడారు. సర్దార్ పటేల్ సేవలను స్మరిస్తూ ఆయన జయంతిని పురస్కరించుకొని నిర్వహించే జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగా దేశ ఐక్యత సమగ్రత సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరు పునరంకితం కావాలని మహేందర్ గౌడ్ పిలుపునిచ్చారు.

నారాయణపురం రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రుణాలు ఇవ్వాలి

యూనియన్ బ్యాంక్ ఆర్ఎం కమలాకర్‌కు వినతి

కేసముద్రం, అక్టోబర్ 31 (పీపుల్స్ డైరీ) : నారాయణపురం గ్రామ రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రుణాలు మంజూరు చేయాలని కోరుతూ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ గుణకంటి కమలాకర్‌ను కలిసి వినతిపత్రం అందించారు. రవి, ఖరీఫ్ రెండు పంటలు కలిపి ఎకరానికి దాదాపు లక్షా 20 వేల రూపాయల వరకు రుణం ఇవ్వాల్సి ఉండగా యూనియన్ బ్యాంక్ కేసముద్రం బ్రాంచ్ లో ఎకరానికి 30 నుంచి 40 వేలు మాత్రమే ఇస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రుణాలు రెన్యువల్ చేసే సమయంలో అసలు, వడ్డీ కలిపి చెల్లించాలని కోరడంతో రైతులు దళారులను, వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి అధిక వడ్డీలు చెల్లిస్తూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కావున రెన్యువల్ చేసేటప్పుడు కేవలం వడ్డీ చెల్లించి రెన్యువల్ చేసేలా కేసముద్రం బ్రాంచ్ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. అలాగే అధిక జనాభా కలిగిన చిన్న ముప్పారం గ్రామ పంచాయతీకి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్త బ్రాంచ్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై ఆర్ఎం కమలాకర్ సానుకూలంగా స్పందించారు. ప్యాబ్ స్కేల్ ప్రకారం రుణాలు ఇవ్వాలని కోరుతూ ఎంపీ బలరాం నాయక్ యూనియన్ బ్యాంక్ రీజినల్ మేనేజర్ కు లేఖ రాశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ధరావత్ రవి, రైతులు భాషా, లాలు, అనిల్, లక్పతి తదితరులు పాల్గొన్నారు.



యాసంగిలో వరి వద్దు.. ఉద్యాన పంటలు ముద్దు

కేసముద్రం, అక్టోబర్ 31(పీపుల్స్ డైరీ) : మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలోని ఇంటికన్నె, నారాయణపురం, కల్వల తదితర గ్రామాల్లో శనివారం జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న రైతులకు ప్రభుత్వ రాయితీలు, ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన కల్పించారు. ఎల్ నినో వర్షాభావ పరిస్థితుల్లో బోర్లు, బావుల కింద కూరగాయలు, ఆయిల్ పామ్, ఉద్యాన పంటలు, పసుపు, మల్బరీ, మునగ, పండ్లు, పూల సాగు మేలని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ వైవిధ్యం కార్యక్రమం సఫలీకృతమవుతోందని, రైతులు స్వచ్ఛందంగా పంట మార్పిడి విధానాన్ని అవలంబిస్తూ ఆయిల్ పామ్ మరియు ఉద్యాన పంటల సాగు వైపు ముందుకు వస్తున్నారని తెలిపారు.రాబోయే యాసంగి సీజన్ లో రైతులు వరిని తగ్గించి ఆరుతడి మరియు ఉద్యాన పంటలు సాగు చేయడం శ్రేయస్కరమని, విద్యుత్, నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. బిందు సేద్యం, ఎత్తు మడులు, మల్చింగ్ పద్ధతులు పాటించడం వల్ల మేలు జరుగుతుందని అన్నారు. రాష్ట్రీయ కృషి వికాస్ యోజన, వీబీజీ రామ్ జీ ఉపాధి పథకం కింద కూరగాయ పందిళ్లకు రాయితీ ఇస్తున్నామని, ఎకరానికి లక్ష రూపాయల వరకు రాయితీ లభిస్తుందని తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలో రైతులు ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ట్రెల్లిస్, కూరగాయ పందిరి సాగు వంటి మేలైన యాజమాన్య



పద్ధతులు పాటిస్తూ కూరగాయలు సాగు చేస్తున్నారని అన్నారు. చాగంటి వెంకటేశ్వర్లు, శీలం వెంకటేశ్వర్లు, గుగులోతు లాకు వంటి రైతులు కూరగాయ పందిళ్ల ద్వారా దొండ, బీర, సొర, తెల్ల కాకర, కంచె కాకర, బోడ కాకరతో పాటు టమోటా, వంగ, పచ్చిమిరప, క్యాప్సికం, దోస, బుడం కాయ, ఆకు కూరలు, పసుపు, వేరుశెనగ వంటి పంటలను సాగు చేస్తున్నారని తెలిపారు. 22 రకాల సేంద్రియ పసుపు సాగు చేస్తూ ఎకరానికి లక్ష రూపాయల ఆదాయం పొందుతున్నారని, కేసముద్రం కూరగాయల రైతులు బీర, బుడం కాయ, కాకర సాగు చేస్తూ ఎకరానికి లక్ష రూపాయలకు పైగా ఆదాయం పొందుతున్నారని వివరించారు. ఈ క్షేత్ర సందర్శనలో ఉద్యాన విస్తరణ అధికారి బి. రమేష్, రైతులు చాగంటి వెంకటేశ్వర్లు, శీలం వెంకటేశ్వర్లు, యశ్వంత్, గూగులోతు లాకు, చంద్రు, సరోజిని తదితరులు పాల్గొన్నారు.



ఫోక్ డాన్స్‌లో రాష్ట్ర స్థాయికి నైన్‌పాక విద్యార్థులు

చిట్యాల, అక్టోబర్ 31 (పీపుల్స్ డైరీ) : భూపాలపల్లి జిల్లా స్థాయిలో నిర్వహించిన ఫోక్ డాన్స్ (జానపద నృత్య) పోటీలలో మండలంలోని నైన్‌పాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ ఘన విజయంతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై పాఠశాల కీర్తి ప్రతిష్ఠలను ఇనుమడింపజేశారని పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎం.సుధాకర్ శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ పాఠశాల ఉపాధ్యాయుడు గట్టు రఘు మార్గదర్శకత్వంలో విద్యార్థినులు ఫోక్ డాన్స్ పోటీలలో మండల స్థాయిలో జిల్లా స్థాయిలో తమ నృత్య నైపుణ్యాన్ని అద్భుతంగా ప్రదర్శించి ప్రథమ స్థానంతో పాటు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం నైన్ పాక పాఠశాల ప్రస్థానంలో ఇదొక మైలురాయి అని కొనియాడుతూ ఉపాధ్యాయుడిని, విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రణీత పల్లవి ప్రవీణ్ కుమార్ ప్రసాద్ నాగరాజ్ లోక శ్రీనివాస్ కోటేశ్వరరావు రఘునాథ్ ఓదెలు సిఆర్పి తిరుపతి విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అంటరానితనాన్ని రూపుమాపాలి

తహసీల్దార్ అడ్లూరి రాజేశ్వర్ రావు, ఎంపీడీవో శ్రీకాంత్



గణపురం, అక్టోబర్ 31 (పీపుల్స్ డైరీ) : సమాజంలో తరతరాలుగా కొనసాగుతున్న అంటరానితనాన్ని పూర్తిగా పారద్రోలి, సమానత్వం, సామాజిక న్యాయం, సోదరభావంతో కూడిన నవ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తహసీల్దార్ అడ్లూరి రాజేశ్వర్ రావు, ఇంచార్జ్ ఎంపీడీవో శ్రీకాంత్ అన్నారు. గణపురం మండలంలోని బుర్రకాయలగూడెం గ్రామంలో శనివారం స్థానిక సర్పంచ్ తుమ్మల సంపత్ ఆధ్వర్యంలో ఎస్సీ మాల కాలనీలో పౌర హక్కుల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ... రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిందని, కులం, మతం, వర్గం పేరుతో వివక్ష చూపడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. ఆధునిక సమాజంలోనూ కొన్ని గ్రామాల్లో అంటరానితనం కొనసాగుతుండటం విచారకరమన్నారు. ఇలాంటి సామాజిక రుగ్మతలను పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి నెలా పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు తమ హక్కులపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ కులవివక్షకు దూరంగా ఉంటూ సమానత్వ భావనతో మెలగాలని, సామాజిక మార్పులో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజ్ కుమార్, ఎస్సీ ఎస్టీ రాష్ట్ర కన్వీనర్ రాసపల్లి భద్రయ్య, పంచాయతీ కార్యదర్శి తీగల రాజు, ఉపసర్పంచ్ భోగం రమా సాయిలు, మాజీ మత్స్యశాఖ చైర్మన్ మునిగాల రమేష్, కారోబార్ తుమ్మల రమేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడిగా మణికుమార్



చిట్యాల, అక్టోబర్ 31 (పీపుల్స్ డైరీ) : ఊహ తెలిసినప్పటి నుండి కాషాయపు జెండా నీడలో పనిచేస్తూ కాగడై వెలిగిన చిట్యాల మండల కేంద్రానికి చెందిన గుండా మణికుమార్ కు భారతీయ జనతా యువ మోర్చాలో కీలక పదవి దక్కింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రానికి చెందిన గుండా మణికుమార్ చిన్నప్పటినుండే ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని పునికి పుచ్చుకొని..అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ లో సభ్యత్వం పొంది..విద్యారంగ సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిన గుండా మణికుమార్ విద్యార్థి యువకులలో దేశభక్తి భావాలను పెంపొందిస్తూ యువతను సన్మార్గంలో నడిపించే విధంగా ప్రేరేపిస్తూ యువతను జాతీయ భావాల వైపు నడిపించే విధంగా విశేష కృషిచేశారు. చిట్యాల మండలంలో హిందూ భావజాలాన్ని వ్యాప్తి చేయడంలో ఆయన చేసిన విశేష కృషిని గుర్తించిన భారతీయ జనతా పార్టీ అధిష్టానం ఆయన సేవలను మరింతగా ఉపయోగించుకునేందుకు ఆయనకు భారతీయ జనతా యువమోర్చా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీలో కీలక బాధ్యతను అప్పగించింది. బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడిగా ఆయనకు పదవి బాధ్యతలను అప్పగించడంతో చిట్యాల మండల కేంద్రంలో కాషాయ సైనికులు సంబరాలను చేసుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన గుండా మణికుమార్ మాట్లాడారు. తనపై నమ్మకంతో ఈ బృహత్తరమైన బాధ్యతలను అప్పగించిన భారతీయ జనతా పార్టీ అధిష్టానానికి రాష్ట్ర నాయకులు చందుపట్ల కీర్తి-సత్యపాల్ రెడ్డి నాగపూరి రాజమౌళి గౌడ్, బిజెపి చిట్యాల మండలం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బుర్ర వెంకటేష్ గౌడ్ మైదం శ్రీకాంత్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తనపై పార్టీ పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం పార్టీ పటిష్టత కోసం సేవ చేస్తానని తెలిపారు.

సంజీవరెడ్డికి ప్రేమ పూర్వక వీడ్కోలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

కేసముద్రం, అక్టోబర్ 31, (పీపుల్స్ డైరీ) : కేసముద్రం మండల రాజకీయాల్లోనూ, వ్యవసాయ మార్కెటింగ్ రంగంలోనూ తనదైన ముద్ర వేస్తూ, నిరంతరం ప్రజాసేవలో తరిస్తున్న కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి వ్యక్తిగత విదేశీ పర్యటనకు సిద్ధమయ్యారు. ఆయన ప్రయాణ నిమిత్తం శనివారం కేసముద్రం, ఇనుగుర్తి మండలాలకు చెందిన ముఖ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. సంజీవరెడ్డి విదేశీ పర్యటన విజయవంతం కావాలని, ఆయన క్షేమంగా తిరిగి రావాలని ఆకాంక్షిస్తూ నేతలంతా హృదయపూర్వక ప్రయాణ శుభాకాంక్షలు తెలియజేశారు. వీడ్కోలు పలికిన వారిలో కేసముద్రం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్, మాజీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కూరెల్లి సతీష్, ఆర్టీఏ మెంబర్ రావుల మురళి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పోలెపాక నాగరాజు ఉన్నారు. అలాగే దన్నసరి మాజీ ఉపసర్పంచ్ బానోతు వెంకన్న, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ మూల భూలోక్ రెడ్డి, సీనియర్ నాయకులు పాయిరాల ప్రభాకర్, వేముల శ్రీనివాసరెడ్డితో పాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి చైర్మన్‌కు సాదర ప్రేమ పూర్వక వీడ్కోలు పలికారు.



లంచం బాగోతం బయటపెడితే కక్ష సాధింపులా?

అవినీతిపై ఫిర్యాదు చేసిన ఉద్యోగులకే వేధింపులు





ప్రస్తావన, సర్వీస్ బుక్ స్వీకరణ రసీదు, ఫిర్యాదు ఉపసంహరణకు ఒత్తిడి, విద్యాశాఖలో తప్పుడు ఆరోపణల ప్రయత్నం, విచారణకు ముందే సెటిల్‌మెంట్ కోరిన ఫోన్ కాల్ వంటి అంశాలన్నింటినీ సమగ్రంగా పరిశీలించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఫిర్యాదుదారులకు రక్షణ కల్పించి, ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రతి అంశంపై నిష్పక్షపాత విచారణ జరిపి, తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోవాలని బాధితులు విజ్ఞప్తి చేస్తున్నారు. అవినీతిని బయటపెట్టిన వారిని వేధించడం కాదు.. వారికి న్యాయం జరిగేలా చూడటమే అధికార యంత్రాంగం బాధ్యత. ఫిర్యాదు చేసిన ఉద్యోగులకు రక్షణ కల్పించి, ఆధారాల ఆధారంగా వాస్తవాలను వెలికితీయాలని ఉద్యోగ వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి.

సర్వీస్ బుక్ అడ్డంపెట్టుకుని బ్లాక్‌మెయిల్

విచారణకు ముందే సెటిల్‌మెంట్‌కు గెజిటెడ్ అధికారి ఒత్తిడి

కలెక్టర్ జోక్యం చేసుకోవాలని బాధితుల విజ్ఞప్తి

నర్సంపేట, అక్టోబర్ 31 (పీపుల్స్ డైరీ) : ఖజానా శాఖలో లంచం డిమాండ్ వ్యవహారాన్ని వెలుగులోకి తెచ్చిన ఉద్యోగులపై కక్షసాధింపు పర్వం మొదలైంది. బిల్లుల మంజూరుకు లంచం అడిగిన ఓ మహిళా ఆడిటర్‌పై బాధితులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో, ఇప్పుడు వారినే లక్ష్యంగా చేసుకుని వేధింపులకు పాల్పడుతున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. డీడీఓపై ఒత్తిడి తేవడంతో పాటు, గోప్యంగా ఉండాల్సిన టోకెన్ నంబర్లతో ఆర్టీఐ దరఖాస్తులు వేయించి బాధిత ఉద్యోగులను బెదిరిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. సదరు మహిళా ఆడిటర్ ఓ ఉద్యోగికి చెందిన సర్వీస్ బుక్‌ను తన వద్దే ఉంచుకుని, ఫిర్యాదు వెనక్కి తీసుకోవాలంటూ దానిని అడ్డం పెట్టుకుని బ్లాక్‌మెయిల్‌కు దిగుతున్నట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. దీనికితోడు విద్యాశాఖ పరిధిలో తప్పుడు ఫిర్యాదులు చేస్తూ అసలు వ్యవహారం నుంచి దృష్టి మళ్లించే యత్నం చేస్తున్నారని మండిపడుతున్నారు. అత్యంత విద్దూరంగా, ఈ ఆరోపణలపై విచారణాధికారిగా వ్యవహరిస్తున్న ఓ గెజిటెడ్ అధికారి, విచారణకు ముందే బాధితుడికి ఫోన్ చేసి సెటిల్‌మెంట్‌కు ఒత్తిడి తేవడం అనుమానాలకు తావిస్తోంది. కలెక్టర్ కూడా మహిళే కావడంతో సదరు ఆడిటర్‌కే మద్దతు లభిస్తుందని బెదిరిస్తూ, పది రోజుల్లోగా ఫిర్యాదు ఉపసంహరించుకోవాలని సూచించినట్లు సమాచారం. ఈ మొత్తం వ్యవహారంపై జిల్లా కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకుని, నిష్పక్షపాత విచారణ జరిపించి అవినీతిని బయటపెట్టిన తమకు రక్షణ కల్పించాలని ఉద్యోగ వర్గాలు విజ్ఞప్తి చేస్తున్నాయి.

కలెక్టర్ జోక్యం చేసుకోని.. బాధితులకు రక్షణ కల్పించాలి!

లంచం డిమాండ్ ఆరోపణలపై సమగ్ర విచారణ జరపడంతో పాటు, ఫిర్యాదు చేసిన ఉద్యోగులపై జరుగుతున్నాయని చెబుతున్న కక్షసాధింపు చర్యలపైనా ప్రత్యేక విచారణ చేపట్టాలని బాధితులు కోరుతున్నారు. డీడీఓపై ఒత్తిళ్లు, ఆర్టీఐ దరఖాస్తుల్లో గోప్యమైన టోకెన్ నంబర్ల

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, వరంగల్ జిల్లా ఓడీసీఎంఎస్ మాజీ చైర్మన్ రామస్వామి నాయక్

గణపురం, అక్టోబర్ 31 (పీపుల్స్ డైరీ) : వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఓటరు నమోదు ప్రక్రియపై బీఆర్ఎస్ పార్టీ నాయకులు సమీక్ష నిర్వహించారు. భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశాల మేరకు గణపురం మండల పార్టీ అధ్యక్షుడు మోతె కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, వరంగల్ జిల్లా ఓడీసీఎంఎస్ మాజీ చైర్మన్ రామస్వామి నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఓటరు నమోదు ప్రక్రియపై పార్టీ శ్రేణులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అర్హులైన పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకునేలా కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వ హామీలు, పాలనపై తమ పార్టీ వైఖరిని





పట్టభద్రులకు వివరించాలని అన్నారు. 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి నెలకొందని పేర్కొన్నారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని కోరారు. పట్టభద్రుల ఓటరు నమోదుతో పాటు ఎన్నికల ప్రచారంలోనూ చురుగ్గా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఉడత సాంబయ్య యాదవ్, కొడారి హైమావతి ధనుంజయ, మద్దెల విజయ అశోక్, మాజీ ఎంపీటీసీ మంద అశోక్ రెడ్డి, కేటీఆర్ కేటీఆర్ సేన జిల్లా అధ్యక్షుడు వీసం భరత్, నాయకులు కసిరెడ్డి వెంకన్న, పబ్బ రవీందర్, రామకృష్ణ, సాయి, వాజిత్, హఫీజ్, ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాలల భద్రత.. సమాజ బాధ్యత...

ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్. దిలీప్ కుమార్, గణపురం ఎస్ఐ అశోక్

గణపురం, అక్టోబర్ 31 (పీపుల్స్ డైరీ) : విద్యార్థులు బాలల హక్కులు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్. దిలీప్ కుమార్ సూచించారు. సురక్షిత్ బచ్పన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం పాఠశాలను సందర్శించి విద్యార్థులకు బాలకార్మిక నిర్మూలన, బాల్య వివాహాల నిరోధం, పోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. బాలల రక్షణకు చట్టాలు కల్పిస్తున్న హక్కులు, వాటి ప్రాధాన్యతను వివరించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి తెలియజేస్తూ, ఎవరైనా అసౌకర్యానికి గురిచేస్తే భయపడకుండా పెద్దలకు తెలియజేయాలని సూచించారు. ఈ సందర్భంగా గణపురం ఎస్ఐ అశోక్ మాట్లాడుతూ... విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు, మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంటూ చదువుపై దృష్టి సారించాలని సూచించారు. సామాజిక మాధ్యమాలను



జాగ్రత్తగా వినియోగించాలని, ఆన్‌లైన్ గేమ్స్‌కు దూరంగా ఉండాలని తెలిపారు. అనవసరమైన అప్లికేషన్లను మొబైల్‌లో ఇన్‌స్టాల్ చేసుకోవడం వల్ల ఆర్థిక నష్టాలు ఎదురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఎవరైనా, ఎవరి వల్లనైనా ఇబ్బందులకు గురైతే బాలల సహాయ టోల్‌ఫ్రీ నంబర్ 1098కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ తిరుపతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య నిర్వహణపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి

మట్టెవాడ, అక్టోబర్ 31 (పీపుల్స్ డైరీ): నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా, నిర్దేశిత నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి.వెంకన్న అధికారులను ఆదేశించారు. శనివారం 29వ డివిజన్ రామన్నపేటలోని కమ్యూనిటీ హాల్, 30వ డివిజన్ బాలసముద్రం, 58, 59వ డివిజన్ల పరిధిలోని ఎన్జీవోస్ కాలనీ, ఇందిరానగర్, ఎక్సైజ్ కాలనీతో పాటు 55వ డివిజన్ భీమారం ప్రాంతాల్లో పర్యటించి నిర్మించిన రోడ్లు, డ్రైన్లు, కమ్యూనిటీ హాల్ పనులను పరిశీలించారు. నిర్మాణాల్లో నాణ్యతా లోపాలకు తావులేకుండా, ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం కలిగేలా పనులు చేపట్టాలని, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఈ సందర్భంగా డివిజన్ 29 రామన్నపేటలో పారిశుద్ధ్య నిర్వహణను పరిశీలించి, ప్రతి ఇంటి నుంచి స్వచ్ఛ ఆటోల ద్వారా తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని ఆదేశించారు. రహదారులపై చెత్త పేరుకుపోకుండా, చెత్త నిల్వ కేంద్రాలు (గార్బేజ్ పాయింట్లు) ఏర్పడకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని పారిశుద్ధ్య సిబ్బందికి సూచించారు. కమిషనర్ వెంట ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవికుమార్, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



99 శాతం ఉత్తీర్ణతతో వైద్య విద్యార్థుల ప్రతిభ

94 మందికి గాను 93 మంది పాస్... కలెక్టర్ రాహుల్ శర్మ అభినందనలు

గణపురం, అక్టోబర్ 31 (పీపుల్స్ డైరీ) : ఫైనల్ ఎంబీబీఎస్ పార్ట్-1 పరీక్షా ఫలితాల్లో వైద్య విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ఏకంగా 99 శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లా వైద్య కళాశాలకు గర్వకారణంగా నిలిచారు. శనివారం విడుదలైన ఫలితాల్లో మొత్తం 94 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, వారిలో 93 మంది ఉత్తీర్ణత సాధించారు. ఈ విజయంపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు. ఉత్తీర్ణులైన వారిలో ఒక విద్యార్థి డిస్టింక్షన్ సాధించగా, 39 మంది ప్రథమ శ్రేణిలో, మరో 53 మంది సాధారణ ఉత్తీర్ణత సాధించారు. విద్యార్థులు క్రమశిక్షణతో, పట్టుదలతో చదివి ఇంతటి ఫలితాలు సాధించడం అభినందనీయమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ విజయానికి వెనుక నిరంతరం కృషి చేసిన వైద్య కళాశాల ప్రిన్సిపల్, ప్రొఫెసర్లు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. వైద్య విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు కేవలం పరీక్షల్లోనే కాకుండా, భవిష్యత్తులో వైద్య వృత్తిలోనూ తమ ప్రతిభను చాటాలని కలెక్టర్ ఆకాంక్షించారు. నైపుణ్యంతో పాటు సేవాభావం, మానవీయ విలువలను అలవర్చుకొని పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించే ఉత్తమ వైద్యులుగా ఎదగాలని సూచించారు. వైద్య కళాశాల విద్యార్థులు సాధించిన ఈ విజయం జిల్లాకు గర్వకారణమని కలెక్టర్ పేర్కొన్నారు.

పీపుల్స్‌డైరీ
కరీంనగర్
ఆదివారం, 1 నవంబర్ 2026
సంపుటి : 18, సంచిక : 220

దేశ ఐక్యత, సమగ్రతకు అంకితమైన నాయకురాలు ఇందిరాగాంధీ



బూర్గంపహాడ్, అక్టోబర్ 31 (పీపుల్స్ డైరీ) : భారతదేశ రాజకీయ చరిత్రలో తనదైన ముద్ర వేసుకొని, దేశ తొలి మహిళా ప్రధానమంత్రిగా విశేష గుర్తింపు పొందిన ఉక్కు మహిళ స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయమని బూర్గంపహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ 42వ వర్ధంతిని పురస్కరించుకొని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. మండల పార్టీ అధ్యక్షుడు పూలపెల్లి సుధాకర్ రెడ్డి నేతృత్వంలో శుక్రవారం మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆమె దేశానికి అందించిన సేవలను, ప్రజాసంక్షేమం కోసం తీసుకున్న నిర్ణయాలను నాయకులు స్మరించుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. దేశంలో ఎన్నో రాజకీయ, ఆర్థిక, సామాజిక సవాళ్లు ఎదురైన సమయంలో ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఇందిరాగాంధీ తనదైన నిర్ణయాలతో భారతదేశ పాలనా చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని తెలిపారు. దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం, పేద ప్రజల అభ్యున్నతి, సామాజిక సమానత్వం, మహిళల సాధికారత వంటి అంశాలకు ఆమె పాలనలో ప్రాధాన్యత లభించిందని గుర్తుచేశారు. ముఖ్యంగా బ్యాంకుల జాతీయీకరణ, గరీబీ హటావో నినాదం వంటి నిర్ణయాలు దేశ చరిత్రలో కీలక ఘట్టాలుగా నిలిచిపోయాయని పేర్కొన్నారు. దేశ సమగ్రత, ఐక్యత, సార్వభౌమత్వ పరిరక్షణ కోసం ఇందిరాగాంధీ చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిదని నాయకులు అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో భారతదేశానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంలో ఆమె కీలక పాత్ర పోషించారని తెలిపారు.



ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులు

మట్టెవాడ, అక్టోబర్ 31 (పీపుల్స్ డైరీ) : మాజీ మంత్రి కొండా సురేఖ మురళి దంపతులు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు గోపాల నవీన్ రాజ్ ఆదేశాల మేరకు కాశిబుగ్గ లోని మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్ నివాళులు అర్పించారు. కాంగ్రెస్ నాయకుడు దాసరి రాజేష్ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఓని భాస్కర్, జారతి రమేష్, క్యాతం రవీందర్, గణిపాక సుధాకర్, నీలం శ్రీనివాస్, సిలివేరు రాజు, పిట్టల కోటి, లాజర్, తరుణ్, నూతన్ బాబు, విశాల్, సాంబన్న, మహేందర్, మహిళలు నూకల రాణి, పల్లకొండ రాజమణి, లావణ్య, పూర్ణ, ఓని రజిత, చిమ్మని లత, కాంగ్రెస్ కార్యకర్తలు, కొండా అభిమానులు పాల్గొన్నారు.

దేశ సమగ్రతకై ఆమె కృషి చిరస్మరణీయం



చిట్యాల, అక్టోబర్ 31 (పీపుల్స్ డైరీ) : భారత మాజీ ప్రధాని ఉక్కు మహిళ దివంగత ఇందిరాగాంధీ 42 వర్ధంతి సందర్భంగా చిట్యాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఆమె చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు దబ్బెట అనిల్ మాట్లాడుతూ దేశ సమగ్రత అభివృద్ధి కోసం ఆమె చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. పేదల సంక్షేమం కోసం బ్యాంకుల జాతీయీకరణ హరిత విప్లవం బంగ్లాదేశ్ విమోచనం వంటి సాహసోపేత నిర్ణయాలతో దేశాన్ని ప్రపంచ పటంలో నిలబెట్టారని కొనియాడారు. ఆమె ఆశయాలను కొనసాగించడమే మనందరి బాధ్యత అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య జిల్లా నాయకులు చిలుకల రాయకోమురు బుర్ర శ్రీనివాస్ గౌడ్ బుర్ర లక్ష్మణ్ గౌడ్ మాజీ ఎంపీటీసీ గుర్రపు సునీత తిరుపతి కట్కూరి పద్మ నరేందర్ ఉప సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు ముద్దన నాగరాజు వార్డు సభ్యులు శనిగరపు మొగిలి తీగల నాగరాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంపెల్లి కిషన్ కొర్రి మైసయ్య పింగళి సతీష్ రెడ్డి చిలుముల రాజమొగిలి బుర్ర మల్లేష్ గుర్రపు అశోక్ యూత్ కాంగ్రెస్ నాయకులు మోత్కూరి సాయి కృష్ణ సర్వ శరత్ కుమార్ పన్నాల శశి తదితరులు పాల్గొన్నారు.

భారత చరిత్రలో చెరగని అధ్యాయం ఇందిరాగాంధీ

నర్సంపేట, అక్టోబర్ 31 (పీపుల్స్ డైరీ) : భారత మాజీ ప్రధాని భారత ఉక్కు మహిళ, ఇందిరా గాంధీ 42వ వర్ధంతి వేడుకలు నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పంబి వంశీకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఉక్కు మహిళ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ఈ సందర్భంగా పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ మాట్లాడుతూ దేశ సమగ్రత, ఐక్యత కోసం తమ జీవితాన్ని ధారపోసిన మహోన్నత నాయకురాలు ఇందిరమ్మను స్మరించుకోవడం మన బాధ్యత అని అన్నారు. దేశాన్ని అఖండ భారతంగా మార్చిన ఉక్కు మనిషి, దేశ సమైక్యత కోసం తన రక్తాన్ని సైతం ధారపోసిన ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరా గాంధీ అని కొనియాడారు, గరీబీ హటావో నినాదంతో పేదరిక నిర్మూలనకు ఇందిరమ్మ చేసిన కృషి, బ్యాంకుల జాతీయీకరణ, భూసంస్కరణలు లాంటి విప్లవాత్మక నిర్ణయాలు దేశ సామాజిక, ఆర్థిక పునాదులను పటిష్టం చేశాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ముత్తినేని వెంకన్న, మాదాసి రవి, ములుకల వినోద సాంబయ్య, కాంపెల్లి వీణ విజేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఎర్ర యాకూబ్ రెడ్డి, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపెల్లి సందీప్, మాజీ ప్రజా ప్రతినిధులు కాట ప్రభాకర్, పేరం బాబురావు, రామగోని సుధాకర్ గౌడ్,పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి



పిన్నింటి కిరణ్ కుమార్ రెడ్డి, 9వ వార్డు అధ్యక్షుడు మేరుగు కిరణ్ యాదవ్, 25వ వార్డు అధ్యక్షుడు మహాదేవుని రాజ్ వీర్, 25వ వార్డు యూత్ అధ్యక్షుడు కాట అఖిల్, వేముల నవీన్ గౌడ్, గుడికందుల సదానందం, కేసరి రాజీవ్, ముదరబోయిన రాజు, పొలబోయిన ప్రణయ్, నల్గొండ వంశీ, కొలువుల స్వామి, దేశి సాయి పటేల్, కొలువుల పవన్, చీకటి శివమణి, అందే రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

పినపాకలో ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు



పినపాక, అక్టోబర్ 31(పీపుల్స్ డైరీ) : పినపాక మండలం ఏడూళ్ల బయ్యారం క్రాస్‌రోడ్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు పేరం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి ఇందిరాగాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆమె ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ డిసిసి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బోడ రమేష్, బూర్గంపాడు మార్కెట్ కమిటీ చైర్మన్ తొలేం కళ్యాణి, దిశా కమిటీ అధ్యక్షులు సమ్మయ్య, సర్పంచులు వెంకటేష్, బాబురావు, చందర్రావు, ఉప సర్పంచులు రామ్మోహన్, అచ్చ నవీన్, నిట్టా శిరీష, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కంది సుబ్బారెడ్డి, లక్ష్మారెడ్డి, గుట్ట య్య, సతీష్ చారి, వార్డు మెంబర్లు వజ్జ రమేష్, తొలేం నవీన్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి

మొగుళ్ళపల్లి, అక్టోబర్ 31(పీపుల్స్ డైరీ) : మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 42వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఇందిరాగాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహ్మద్ రఫీ, మండల నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ మాట్లాడుతూ. గత 120 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ ఎంతోమంది బడుగు బలహీన వర్గాలకు సేవ చేసినటువంటి మహోన్నతమైన వ్యక్తి. అలాగే భారతదేశంలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీలు ఓసిలో వెనుకబడిన వారికి ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టి ప్రజల హృదయాలలో స్థానం సంపాదించిన గొప్ప వ్యక్తి, అంతేకాకుండా భారతదేశానికి మాజీ ప్రధానమంత్రిగా పనిచే సారని అలాంటి గొప్ప వ్యక్తులను జయంతి వర్ధంతి లకు గుర్తుంచుకొని వారికి ఘనమైన నివాళులర్పించడం మనందరి బాధ్యతగా భావిస్తున్న. రానున్న రోజుల్లో బావి భారత ప్రధానమంత్రిగా రాహుల్ గాంధీని కుర్చీలో కూర్చుండబెట్టే బాధ్యత మనందరిదని ఆయన



అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి సుదర్శన్ గౌడ్, క్యాతరాజు రమేష్, నడిగోటి రాము, ఎలేటి శివారెడ్డి, మంగళపల్లి శ్రీనివాస్, చాట్ల రవీందర్, ఎర్రబెల్లి కోటేశ్వరరావు, క్యాతరాజు లింగమూర్తి పడిదల నర్సింగరావు, జనార్దన్, వివిధ గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్లు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు



గణపురం, అక్టోబర్ 31 (పీపుల్ డైరీ) : భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 42వ వర్ధంతి వేడుకలను శనివారం మండలంలోని ధర్మారావుపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాళ్లపెల్లి భాస్కర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ... దేశ సమగ్రత,సార్వభౌమత్వం, ఆర్థికాభివృద్ధి,పేదల సంక్షేమానికి ఇందిరా గాంధీ అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. భారత రాజకీయ చరిత్రలో ధైర్యసాహసాలకు, దృఢ సంకల్పానికి, నాయకత్వ పటిమకు ఆమె ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. ఎన్నో సవాళ్లు,ఒడిదుడుకులు ఎదురైనా దేశ ప్రయోజనాలే లక్ష్యంగా ఆమె సాగించిన ప్రస్థానం భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూజారి రాజేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల మల్లయ్య, జీలకర్రపు సాయిలు, గండు శీను, మాడ శంకర్, ఆరెండుల శంకర్,మద్ది దేవేందర్, కటకం స్వామి, ఆకుల సదయ్య, ఆకుల రవి, ఆకుల రవీందర్, ఆకుల సుభాష్, గందె ప్రకాష్, ఊరేటి రాజయ్య, కోదాటి మురళి, ఆకుల రమేష్, ఆకుల చింటూ, దూలం శంకరయ్య, మాడ లింగయ్య, బొల్లం రవీందర్, గంపల స్వామి, చిన్నపాక చిరంజీవి, మాల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

తుఫాన్ దెబ్బతిన్న కోనసీమలో
తెలంగాణ విద్యుత్ సిబ్బంది సేవలు





కోనసీమ(ఏపీ), అక్టోబర్ 31 (పీపుల్స్ డైరీ) : అర్నబ్ తుఫాన్ ప్రభావంతో విద్యుత్ వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిన్న ఆంధ్రప్రదేశ్ లోని కోనసీమ జిల్లాలో తెలంగాణ విద్యుత్ సిబ్బంది పునరుద్ధరణ పనుల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. తెలంగాణ ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ వరుణ్ రెడ్డి ఆదేశాల మేరకు, ములుగు సర్కిల్ నుండి 5 ప్రత్యేక బృందాలను కోనసీమ జిల్లాకు పంపించారు. ఈ బృందాలు ప్రస్తుతం కాట్రేనికోన మండలం, వాడపాలెం గ్రామంలో విద్యుత్ స్తంభాలు నిలబెట్టడం, తెగిపోయిన లైన్లను పునరుద్ధరించడం వంటి పనులను ముమ్మరంగా చేపడుతున్నాయి. ఈ పునరుద్ధరణ పనులు అదనపు విభాగ ఇంజనీర్ సందీప్ పాటిల్, సహాయ విభాగ ఇంజనీర్ కృష్ణారావు పర్యవేక్షణలో జరుగుతున్నాయి. మంగపేట మండలానికి చెందిన స్టాండర్డ్ ఏ1 ఎలక్ట్రికల్స్ యజమాని, కాంట్రాక్టర్ ఆక రవి ఆధ్వర్యంలో 24 మంది నైపుణ్యం కలిగిన సిబ్బంది రేయింబవళ్లు శ్రమిస్తున్నారు. తుఫాన్ తో అంధకారంలో చిక్కుకున్న గ్రామాలకు త్వరగా విద్యుత్ వెలుగులు అందించాలనే లక్ష్యంతో సిబ్బంది పనిచేస్తున్నారు.

నేరాల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యమే ధ్యేయం

పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం, అక్టోబర్ 31 (పీపుల్స్ డైరీ) : "ప్రజల భద్రతకు భరోసా.. నేరాల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యమే ధ్యేయంగా కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. ఇటీవల కాలంలో టేకులపల్లి లోని కేసీఆర్ టవర్ ప్రాంతంలో కొంతమంది గంజాయి సేవిస్తున్నారని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారంతో ఖమ్మం డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో సిఏఆర్ ఫోర్స్, టాస్క్ ఫోర్స్, స్పెషల్ బ్రాంచ్, సెంట్రల్ క్రైమ్ స్టేషన్, ఈగల్ ఫోర్స్, క్లూస్ టీమ్, మొత్తం 286 మంది పోలీస్ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు చేయడంతో పాటు కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 52 బ్లాక్ లలోని ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనుమానాస్పద వ్యక్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. సరైన ధ్రువపత్రాలు లేని 62 ద్విచక్ర వాహనాలు,5 ఆటోలు స్వాధీనం చేసుకొని స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. అదేవిదంగా 105 మంది వేలిముద్రలు తీసుకొని పరిశీలించడం జరిగింది. గంజాయి అమ్ముతున్న ఇద్దరిని, గంజాయి సేవిస్తున్న 12 మంది, 50 గ్రాముల పొడి గంజాయి,ముగ్గురు చోరి నిందితులను, ఇద్దరు అనుమానితులు గుర్తించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... నేరరహిత ప్రాంతాలుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పోలీస్ యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు.ఈ ప్రాంతంలో స్థానిక ప్రజలు కోరుకున్నట్లు పోలీస్ పెట్రోలింగ్ మరింత





ముమ్మరం చేస్తామని, బెల్ట్ షాపులపై ఎక్సైజ్ శాఖ మాట్లాడి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుం దన్నారు. ప్రధానంగా యువత చెడు అలవాట్లకు బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దు సూచించారు. గంజాయి విక్రయదారుల సమాచారాన్ని పోలీసులకు తెలియజేసి గంజాయి రహిత సమాజ నిర్మాణంలో పోలీసులకు సహకరిస్తూ.. యువత భవిష్యత్తు ను కాపాడటంలో భాగస్వాములు కావాలన్నారు. అదేవిదం గా స్వీయ రక్షణ కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవా లన్నారు. సీసీ కెమెరాల వల్ల అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేయవచ్చు అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు స్థానికులు స్వచ్ఛందంగా ముందుకు రావాలని సూచించా రు. అసాంఘిక కార్యకలాపాలపై, నేరస్తుల కదలికపై నిరతరం నిఘా ఉంటుందన్నారు. అపరిచితుల పట్ల అప్రమత్తంగా వుండాలని, ఎవరైనా కొత్త వ్యక్తులు సంచరిస్తునట్లయితె స్థానిక పోలీసులకు కాని డయల్ 112కు సమాచారం ఇవ్వాలన్నారు. నేరాల నియం త్రణ కోరకు నిరంతరం పోలీస్ పెట్రోలింగ్ వాహనాలు, బ్లూకోల్ట్స్ సిబ్బంది ఆయా ప్రాంతల స్థితిగతులపై ఎప్ప టికప్పుడు సమాచారం తెలుసుకోవడంతో పాటు పాత నేరస్థుల సమాచారాన్ని సేకరించడం చేస్తారని తెలిపారు. స్థానిక ప్రజలకు ఎలాంటి అభద్రత భావం లేకుండా ఇలాంటి ఆకస్మికంగా తనిఖీలు నిరంతరం కొనసాగు తాయని తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ రామానుజం,ఏసీపీలు రమణమూర్తి, ఎస్బీ ఏసీపీ మహేష్, సైబర్ క్రైమ్ ఏసీపీ ఫణిందర్, సిసియస్ ఏసీపీ సర్వర్, సిఐలు సాదిక్ పాషా, చిట్టిబాబు, కరుణాకర్, శివప్రసాద్, నాగరాజు, ఆర్ఐలు కామరాజు, శ్రీశైలం పాల్గొన్నారు.

పీపుల్స్‌డైరీ
కరీంనగర్
ఆదివారం, 1 నవంబర్ 2026
11
సంపుటి : 18, సంచిక : 220

రైతుల అభ్యున్నతికి నూతన మార్కెట్ కమిటీ కృషి చేయాలి

నూతన వైస్‌చైర్మన్, డైరెక్టర్లను సన్మానించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



మణుగూరు, అక్టోబర్ 31 పీపుల్స్ డైరీ) : బూర్గంపాడు మార్కెట్ కమిటీకి నూతనంగా ఎన్నికైన వైస్ చైర్మన్, డైరెక్టర్లకు రాజకీయ ప్రముఖులు, కాంగ్రెస్ పార్టీ నాయకుల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులను పినపాక ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. శనివారం మణుగూరు మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మార్కెట్ కమిటీ నూతన వైస్ చైర్మన్ కాకా రాములు, డైరెక్టర్లు పాల్వంచ శ్రీను, ఏనిక మంగమ్మ, లోడిగా సత్యనారాయణలను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన వారు మార్కెట్ కమిటీ అభివృద్ధికి, రైతుల సంక్షేమానికి అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి మార్కెట్ కమిటీలు ఎంతో కీలకమని, రైతులకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూ వారి సమస్యల పరిష్కారంలో క్రియాశీలక పాత్ర పోషించాల్సిన బాధ్యత నూతన పాలకవర్గంపై ఉందని సూచించారు. రైతులు కష్టపడి పండించిన పంటలను మార్కెట్‌కు తీసుకువచ్చినప్పుడు వారికి సరైన ధర, అవసరమైన సౌకర్యాలు అందేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ పరిధిలోని రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వాటిని గుర్తించి పరిష్కారానికి చొరవ చూపాలని, ప్రభుత్వ వ్యవసాయ సంక్షేమ పథకాలు అర్హులైన రైతులకు చేరేలా కృషి చేయాలని సూచించారు. మార్కెట్ యార్డుల్లో రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, పంటల విక్రయాలకు అనుకూలమైన వాతావరణం కల్పించే దిశగా నూతన పాలకవర్గం ప్రత్యేక దృష్టి సారించాలని ఆకాంక్షించారు. పదవులు అనేవి కేవలం హోదాలు మాత్రమే కాకుండా ప్రజలకు, ముఖ్యంగా అన్నదాతలకు సేవ చేసే అవకాశాలని భావిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే సూచించినట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు, మార్కెట్ కమిటీ పాలకవర్గం, సంబంధిత అధికారులు సమన్వయంతో ముందుకు సాగినప్పుడే రైతులకు మెరుగైన ఫలితాలు అందుతాయని పేర్కొన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన వైస్ చైర్మన్ కాకా రాములు, డైరెక్టర్లు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ రైతుల సమస్యల పరిష్కారానికి, మార్కెట్ కమిటీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. రైతుల అవసరాలను గుర్తించి వారి ప్రయోజనాలకు ప్రాధాన్యతనిస్తూ బాధ్యతలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొలమూరు రాజు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు కురం రవి ముదిరాజ్, జిల్లా కార్యదర్శి దొబ్బల వెంకటప్పయ్య, జిల్లా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు బానోతు లక్ష్మణ్ నాయక్, సారంపల్లి రామ్ రెడ్డి, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకులు సామా శ్రీనివాసరెడ్డి, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మహిళా నాయకులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని నూతన పాలకవర్గానికి అభినందనలు తెలియజేశారు.



ఉద్యోగ విరమణ పొందిన పోలీస్, హోంగార్డ్

అధికారులను సన్మానించిన సీపీ

ఖమ్మం, అక్టోబర్ 31 (పీపుల్స్ డైరీ) : ఉద్యోగ విరమణ పొందిన పోలీస్, హోంగార్డ్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలందించారారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ రామానుజం, ఏఆర్ ఏసీపీ నర్సయ్య ,ఆర్ ఐ లు కామరాజు, సురేష్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు హేమనాథ్, హోంగార్డు సంక్షేమ సంఘం అధ్యక్షులు బంక శ్రీను, జాతీయ ఉపాధ్యక్షులు సీసీ 21 ఈ.వెంకటేశ్వర్లు, సంక్షేమ సంఘం సీనియర్ అడ్వైజర్ డి.రమేష్, అడ్వైజర్ సిహెచ్.నాగరాజు, గురుమూర్తి, గౌస్ పాషా, అసిన్ అహ్మద్, పవన్, నాగరాజు, హోంగార్డ్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

ఉపాధి కోరిన ప్రతి ఒక్కరికీ పని కల్పించాలి!

అధికారులకు ఎంపీడీవో ముత్యాలరావు ఆదేశాలు



అశ్వాపురం, అక్టోబర్ 31 (పీపుల్స్ డైరీ) : గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు మరింత పని కల్పించడంతో పాటు, ఉపాధి కోరిన ప్రతి ఒక్కరికీ పనిదినాలు అందేలా అధికారులు సమన్వ యంతో పనిచేయాలని అశ్వాపురం ఎంపీడీవో ముత్యాల రావు సూచించారు. గ్రామాల్లో ఉపాధి పనులపై ప్రజలకు అవగాహన కల్పించి, పనులకు హాజరయ్యే కూలీల సంఖ్యను గణనీయంగా పెంచేందుకు క్షేత్రస్థాయిలో ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అశ్వాపురం మండలంలోని గొందిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో గొందిగూడెం, గొందిగూడెం కొత్తూరు, ఎలకలగూడెం, మనుబోతులగూడెం గ్రామపంచాయతీలకు చెందిన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లతో ఎంపీడీవో ముత్యాలరావు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామపంచాయతీల పరిధిలో అమలవుతున్న వీబీ-జీ రామ్-జీ ఉపాధి హామీ పథకం పనుల పురోగతిని సమీక్షించారు. గ్రామాల్లో ఉపాధి పనులకు అర్హులైన కూలీలను గుర్తించి, వారిని పనుల్లో భాగస్వాములను చేయాలని సూచించారు. ముఖ్యంగా పని కావాలని దరఖాస్తు చేసుకున్న ప్రతి కూలీకి ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఉపాధి పనులపై గ్రామస్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించి, కూలీలకు పథకం ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, ఇతర సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న "మహర్షి" ప్రస్థానం

మేడారం ప్రాంత బాలుడికి సిలికాన్ కాలు

అమర్చుటలో తన వంతు సాయం



పినపాక, అక్టోబర్ 31 (పీపుల్స్ డైరీ) : ములుగు జిల్లా తాడువాయి మండలం మేడారం గ్రామానికి చెందిన సిద్ధ బోయిన రమేష్, స్వప్న దంపతుల పెద్ద కుమారుడు "యువిన్" ప్రమాదవశాత్తు 7 నెలల క్రితం కాలును కోల్పోయాడు. అక్టోబర్ 16న సమ్మక్క సారలమ్మ దర్శనానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలానికి చెందిన " మహర్షి" స్వచ్ఛంద సేవా సంస్థ స్థాపకులు తోలెం శ్రీనివాసరావు వెళ్లి, అక్కడ విషయం తెలుసుకొని పిల్లవాని తల్లిదండ్రులకు కాలు పెట్టిస్తానని మాట ఇచ్చి, విజయవాడలోని ఇవాల్యుయేషన్ సెంటర్ నుండి ఉచితంగా జపాన్ టెక్నాలజీ కృత్రిమకాలును దాత కస్తూరి శ్రీనివాసరావు దంపతుల సహకారంతో మేనేజర్ జిన్ను నాగరాజు వాళ్లతో సంప్రదించి అక్టోబర్ 30న కృత్రిమ కాలును అమర్చడం జరిగింది. ఏడు నెలల నుండి మంచానికి పరిమితమైన తన కొడుకును చూసుకున్న తల్లిదండ్రులు, కృత్రిమ కాలు అమర్చడంతో గతంలో మాదిరిగా నడవడం చూసి సంతోష పడుతున్నారు. ఉచితంగా కాలు అమర్చేదుకు సహాయం చేసిన తోలెం శ్రీనివాసరావుకు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు కొనసాగించాలని ప్రజానీకం కోరుకుంటున్నారు.

నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ

జ్యుడిషియల్ కస్టడీకి తరలింపు



ఏన్కూరు, అక్టోబర్ 31 (పీపుల్స్ డైరీ) : ఏన్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైమ్ నంబర్ 19/2026, బి ఎన్ ఎస్ సెక్షన్లు 65(2) ఆర్/డబ్ల్యూ 62 మరియు పోక్సో చట్టం, 2012 లోని సెక్షన్లు 9(ఎ) ఆర్ /డబ్ల్యు 10 ప్రకారం నమోదైన కేసులో నిందితుడు చల్లా ఎల్లయ్య, వయస్సు 32 (సంవత్సరాలు) ఏన్కూరు మండలం , ఖమ్మం జిల్లా, విచారణ నిమిత్తం న్యాయస్థానం విధించిన పలు వాయిదాలకు హాజరుకాకపోవడంతో, 30.10.2026న రెండవ ఫాస్ట్ ట్రాక్ సెషన్స్ కోర్టు, ఖమ్మం వారు నిందితుడిపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేశారు.ఈ క్రమంలో తేదీ 31.10.2026న ఏన్కూరు పోలీసులు న్యాయస్థానం జారీ చేసిన నాన్ బెయిలబుల్ వారెంట్‌ను అమలు చేస్తూ నిందితుడు చల్లా ఎల్లయ్యను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం నిందితుడిని న్యాయస్థానం ఎదుట హాజరుపర చగా, న్యాయ స్థానం ఆదేశాల మేరకు జ్యుడీషియల్ కస్టడీకి రిమాండ్ చేయడంతో సబ్ జైలుకు తరలించడం జరిగిందన్నారు. ప్రజలకు ఏసీపీ వసుంధర యాదవ్, ఐపీఎస్ పలు సూచనలు చేశారు. క్రిమినల్ కేసుల్లో నిందితులుగా ఉన్న వ్యక్తులు న్యాయస్థానం జారీ చేసే సమన్లు, నోటీ సులు మరియు ఇతర ఆదేశాలను తప్పనిసరిగా పాటిం చాలన్నారు. కోర్టు విచారణకు నిర్ణయించిన ప్రతి వాయిదాకు హాజరుకావాలనీ, అనివార్య కారణాల వల్ల హాజరుకాలేని పరిస్థితుల్లో ముందు గానే న్యాయవాది ద్వారా న్యాయస్థానానికి తెలియ జేసి తగిన అనుమతి పొందాలన్నారు. కోర్టు విచారణలకు పదేపదే గైర్హాజరు కావడం వల్ల నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీ అయ్యే అవకాశం ఉంటుందన్నారు. కోర్టు ఆదేశాలను గౌరవించడం ప్రతి పౌరుడి బాధ్యత అని, చట్టాన్ని గౌరవిస్తూ, న్యాయవ్యవస్థకు సహకరించి బాధ్యతాయుత పౌరులుగా వ్యవహరించాలని ఏసీపీ వసుంధర యాదవ్, కల్లూరు సబ్ డివిజన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

పిల్లల పరిశీలన అనువర్తనంపై అవగాహన



పినపాక, అక్టోబర్ 31(పీపుల్స్ డైరీ) : పినపాక మండల విద్యాశాఖ అధికారి కొమరం నాగయ్య ఆధ్వర్యంలో శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పినపాకలో పిల్లల పరిశీలన అనువర్తనంపై మండల స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పాఠశాల ప్రధానోపాధ్యాయుల ప్రవేశం ద్వారా తరగతి ఉపాధ్యాయులకు పరిశీలన బాధ్యతలు ఎలా అప్పగించాలి, ఉపాధ్యాయులు తమ ప్రవేశం ద్వారా తరగతిలోని ప్రతి విద్యార్థికి పరిశీలన, పరిశీలన లేని ప్రక్రియను ఎలా నిర్వహించాలి, విద్యార్థుల పూర్తి వివరాలను అనువర్తనంలో ఎలా నమోదు చేయాలి అనే అంశాలపై క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ముఖ్యంగా ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను త్వరగా గుర్తించి, వారికి అవసరమైన చదువు, తోడ్పాటు, సౌకర్యాలు అందించడంలో ఈ అనువర్తనం ఎంతో కీలకంగా ఉపయోగపడుతుందని వివరించారు. అందరూ ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని బాధ్యతగా నిర్వహించి నూటికి నూరు శాతం నమోదు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామిరెడ్డి , ప్రత్యేక ఉపాధ్యాయురాలు దీవెన , వనరుల వ్యక్తి సంతోష్ , విద్యా సహాయకురాలు అంబిక, పినపాక మండల పరిధిలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సమూహ వనరుల సహాయకులు పాల్గొన్నారు.

కరువు రహిత తెలంగాణ కోసం చర్యలు చేపట్టాలి : జక్కుల తిరుపతి



దుగ్గొండి, అక్టోబర్ 31 (పీపుల్స్ డైరీ) : రాష్ట్రంలో నెలకొన్న ప్రతికూల పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వం తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టాలని సిపిఐ (ఎంఎల్) రైతు కులీ సంఘం వరంగల్ జిల్లా నాయకుడు కామ్రేడ్ జక్కుల తిరుపతి డిమాండ్ చేశారు. శనివారం దుగ్గొండి మండలం గిర్నిబావి గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జక్కుల తిరుపతి మాట్లాడుతూ... రాబోయే రోజుల్లో దేశంలో 'ఎల్ నినో' ప్రభావం తీవ్రంగా ఉండబోతోందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారని పేర్కొన్నారు. ఇటువంటి క్లిష్ట సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుచూపుతో వ్యవహరించి రైతులను, పేద ప్రజలను ఆదుకోవడానికి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దగోపతి జెడ్పీ పాఠశాలకు నవీన్ నికోలస్ అభినందన



ఖమ్మం, అక్టోబర్ 31 (పీపుల్స్ డైరీ) : కొణిజర్ల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దగోపతి ప్రధానోపాధ్యాయులు కోపిల మార్క్, జీవశాస్త్ర ఉపాధ్యాయుడు మాదినేని నరసింహారావు ను హైదరాబాద్‌లోని పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్ శనివారం ఘనంగా సన్మానించి అభినందించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దగోపతి యందు గత రెండు సంవత్సరాలుగా కిచెన్ గార్డెన్ ను అభివృద్ధి చేసి పిల్లలకు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించడం కొరకు కృషి చేస్తున్నందు కు వారిని ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల ఆవరణలో గత సంవత్సరం టమాటా, సోర, వంకాయ పెంచడం, ఈ విద్యాసంవత్సరం సోరకాయ, అరటి, మునగ, సోయాబీన్స్ పెంచుతు పిల్లలకు భోజనం లో పోషకాహారం అందించడం అభినందనీయం అన్నారు. పిల్లలకు పోషకాహారం, మిశ్రమ పంటలు, సేంద్రియ ఎరువులు వాడకం, పురుగు మందులు వాడకుండా అవగాహన కల్పించడన్ని నవీన్ నికోలస్ అభినందించారు. ఖమ్మం విద్యాశాఖ అధికారి వాసంతి, గ్రామస్థులు, ఉపాధ్యాయులు పాఠశాలకి రాష్ట్ర స్థాయి గుర్తింపు పట్ల హర్షం వ్యక్తంచేశారు..

కల్వలానగరంలో మొక్కలు నాటిన గ్రామస్తులు

కరకగూడెం, అక్టోబర్ 31 (పీపుల్స్ డైరీ) : కరకగూడెం మండలం, కల్వలానగరం గ్రామంలో కోనేరు సంస్థ ఆధ్వర్యంలో శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ పరిసరాలను శుభ్రపరిచి, ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మరియు దారుల పక్కన మొక్కలు నాటారు. పర్యావరణాన్ని కాపాడుకునేందుకు చెత్త సంచుల వాడకాన్ని తగ్గించాలని, ఊరిని పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సంస్థ సిబ్బంది గ్రామస్తులకు వివరించారు. పచ్చదనం పెంచడం, పరిశుభ్రమైన వాతావరణాన్ని కాపాడుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని తెలిపారు. గ్రామ సర్పంచి కల్తి విజయ్ కుమార్ మాట్లాడుతూ, కోనేరు సంస్థ ద్వారా గ్రామంలో ప్రజలకు ఉపయోగపడే అనేక అభివృద్ధి, పచ్చదనం కాపాడే కార్యక్రమాలు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి కల్తి విజయ్ కుమార్, ఉప సర్పంచి స్వర్ణ లత, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, అంగన్ వాడీ ఉపాధ్యాయురాలు, ఆశా కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది, కోనేరు సంస్థ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. మన గ్రామం మన బాధ్యత, పరిశుభ్రత మనందరి బాధ్యత అనే సందేశంతో ఈ శ్రమదాన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.



పట్టభద్రుల ఓటరు నమోదుపై బీఆర్ఎస్ ప్రత్యేక దృష్టి

కూనవరంలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన బీఆర్ఎస్ నాయకులు



మణుగూరు, అక్టోబర్ 31 (పీపుల్స్ డైరీ) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆదేశాల మేరకు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేసేందుకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు క్షేత్రస్థాయిలో ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా మణుగూరు మండలం కూనవరం గ్రామపంచాయతీ పరిధిలోని పీవీ కాలనీ ఏరియా, ఆర్జినరీ క్వార్టర్స్‌లో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీబీజీకేఎస్ కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు వూకంటి ప్రభాకర్ రావు, మణుగూరు మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జడ్పీటీసీ సభ్యులు పోషం నరసింహారావు, మణుగూరు సొసైటీ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు తదితరులు కాలనీల్లో పర్యటించి అర్హులైన పట్టభద్రులను నేరుగా కలిశారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు సంబంధించిన వివరాలను తెలియజేస్తూ, ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. పట్టభద్రుల ఓటు హక్కు ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రత్యేక ప్రాధాన్యత కలిగి ఉందని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ముందుగా ఓటరుగా నమోదు కావాలని నాయకులు సూచించారు. ముఖ్యంగా డిగ్రీ పూర్తి చేసిన యువత, ఉద్యోగులు, వివిధ వృత్తుల్లో కొనసాగుతున్న పట్టభద్రులు ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన పెంచుకోవాలని కోరారు. కేవలం ఎన్నికల సమయంలోనే కాకుండా ప్రజాస్వామ్య ప్రక్రియలో పట్టభద్రుల భాగస్వామ్యం నిరంతరం ఉండాలని పేర్కొన్నారు. గ్రామాలు, కాలనీల వారీగా పట్టభద్రులను గుర్తించి, అర్హులైన వారందరికీ ఓటరు నమోదు ప్రక్రియపై సమాచారం అందించడమే లక్ష్యంగా ఈ ఇంటింటి కార్యక్రమాన్ని చేపట్టినట్లు నాయకులు తెలిపారు. ప్రతి ఒక్కరికీ ఓటు హక్కుపై అవగాహన కల్పించడంతో పాటు, నమోదు ప్రక్రియలో ఎదురయ్యే సందేహాలను నివృత్తి చేసేందుకు పార్టీ శ్రేణులు కృషి చేస్తున్నాయని వెల్లడించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముత్యంబాబు, అడపా అప్పారావు, వట్టం రాంబాబు, నూకరాపు రమేష్, మడి వీరన్నబాబు, కలగూర శంకర్, బాబురావు, పారుపల్లి రమేష్, నాలం మల్లేష్, వర్మ, మేకల రమేష్, గుగులోత్ రవి తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT RATNA GRAPHICS, 2-3-703/7, THIRUMALA NAGAR COLONY, OPP : POLICE LINE, AMBERPET, HYDERABAD, TELANGANA - 500013, PUBLISHED AT H.NO. 3-4-396, NEW RAYAPURA, HANAMKONDA, WARANGAL, TELANGANA - 506001.
EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044, e-mail : peoplesdairydaily@gmail.com